


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

**VISION ANDHRA TELUGU DAILY**




మంగళవారం 02 జూన్ 2026 | Tuesday 02 June 2026 | హైదరాబాద్ | ➪ పేజీలు: 12+12 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 63 | Vol.No 28 Issue No .63 | Hyderabad | www.visionandhra.in



# ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## - కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 1(విజన్ ఆంధ్ర); మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ స్థానిక సంస్థల) పురుషోత్తం పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్లు అనిల్ కుమార్ మరియు (ఇంచార్జ్) పురుషోత్తం పర్యవేక్షణలో, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 02న జరుపు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, వచ్చిన అతిథులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు

# సిద్దిపేట జిల్లా ప్రజావాణిలో 126 ఆర్జీలు వచ్చినవి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 జూన్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 126 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఎస్డిసి లు వరలక్ష్మి, సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

రెవిన్యూ విభాగము

జిల్లా కలెక్టర్, కుమ్రం భీం ఆసిఫాబాద్

### ప్రాధమిక నోటిఫికేషన్

ఫారం - VI

జిల్లా కలెక్టర్ కొమురం భీమ్ ఆసిఫాబాద్
ఫైల్ నెం. G2/103/2025 తేది: 23-05-2026
ప్రత్యక ఉప కలెక్టర్ (భూ.సే.) యూనిట్-1,
డా॥ బి.ఆర్. అంటేద్కర్ ప్రాణహిత ప్రాజెక్ట్
ఆసిఫాబాద్ లేఖ నం బి/04/2025 తేది: 25-04-2026
గేట్ నెంబర్ (09) తేది: 23-05-2026

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్ నగర్ మండలములో గల నజ్రుల్ నగర్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణము ఎకరాలు 1.07 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా శ్రీ కుమ్రం భీం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని భావించినందున సెక్షన్ 6 (2) క్రింద (చట్టం 30/2013) లో పేర్కొనిన ప్రకారం మద్య తరహా నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

భూసేకరణ, పునరుపాది, పునఃరావాస కల్పనకు పారదర్శకత హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 సవరణ కొరకు ఉద్దేశించి జారి చేసిన ఆర్డినెన్సు నెం. 4/2015 తేది: 03.04.2015 సెక్షన్ 10 ఎ (1) (ఐ) చట్టమును అనుసరించి సెక్షన్ 3 (ఇ) ఆఫ్ ఆర్.ఎఫ్.ఎల్.ఎ.ఆర్.ఆర్. యాక్ట్, 2013 రీడ్ విత్ రూల్ 2(1) (సి) ఆఫ్ టి.యస్.ఆర్.యఫ్.సి.టి. లోని ఎల్.ఎ.ఆర్.ఆర్ రూల్స్ 2014 ద్వారా సంక్రమించిన అధికారములతో చాప్టర్ 02 లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 03 ప్రకారం ఆహార భద్రత పరిరక్షణ మినహాయింపు ఇచ్చి అనుబందములో పేర్కొనిన భూములకై భూసేకరణ ప్రకటన జారి చేయనైనది.

#### షెడ్యూల్

గ్రామము: నజ్రుల్ నగర్ D 43 Addl మండలము: కాగజ్ నగర్ జిల్లా: కుమ్రం భీం ఆసిఫాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం | హక్కు విధము | భూమి విధము | క్రిందగల ప్రాంతము (ఎ.గుం) | పట్టేదార్ మరియు తండ్రి పేరు చిరునామా | అనుభవ దారు మరియు తండ్రి పేరు | హద్దులు సర్వే.నం ఉ | ద | తూ | ప | చెట్లు రకము | సంఖ్య | కట్టడములు రకము | ప్లింత్ ఏరియా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 1 | 49 | PP | ఖుస్కి | 0.07 | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి | | | | | 0 | 0 | 0 | 0 |
| 2 | 49/2 | PP | ఖుస్కి | 0.06 | ప్రభుత్వ భూమి | భూపతి సర్కార్ తండ్రి భూధర్ సర్కార్ | | | | | 0 | 0 | 0 | 0 |
| 3 | 49/2 | PP | ఖుస్కి | 0.08 | ప్రభుత్వ భూమి | దేవెన్ సర్కార్ తండ్రి సర్కార్ ప్రపుల్ల | | | | | 0 | 0 | 0 | 0 |
| 4 | 49/2 | PP | ఖుస్కి | 0.04 | ప్రభుత్వ భూమి | సర్కార్ దుక్కిరా తండ్రి సర్కార్ రాని బాల | | | | | 0 | 0 | 0 | 0 |
| 5 | 49/2 | PP | ఖుస్కి | 0.02 | ప్రభుత్వ భూమి | రోడ్ | 49 | HS | 49/7 | 49/6 | 0 | 0 | 0 | 0 |
| 6 | 49/2 | PP | ఖుస్కి | 0.04 | ప్రభుత్వ భూమి | సర్కార్ లలిత భర్త సర్కార్ సనాతాన్ | 49 | HS | 49/8 | Road | 0 | 0 | 0 | 0 |
| 7 | 49/2 | PP | ఖుస్కి | 0.06 | ప్రభుత్వ భూమి | జానీ సర్కార్ తండ్రి భూ దర్ సర్కార్ | 49 | HS | 49/9 | 49/8 | 0 | 0 | 0 | 0 |
| 8 | 49/2 | PP | ఖుస్కి | 0.03 | ప్రభుత్వ భూమి | కాళిదాసి సర్కార్ భర్త హరి పథ సర్కార్ | 49 | HS | 49/10 | 49/8 | 0 | 0 | 0 | 0 |
| 9 | 49/2 | PP | ఖుస్కి | 0.07 | ప్రభుత్వ భూమి | రఘునాథ్ సర్కార్ తండ్రి బిజ్జు సర్కార్ | 49 | HS | 47 | 49/9 | 0 | 0 | 0 | 0 |
| | | | మొత్తం | 1.07 | | | | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునఃరుపాధి, పునఃరావాస కల్పనకు పాదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11 (1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) విభాగం -1 డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్ట్, ఆసిఫాబాద్ వారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం/కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనం చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోకి ప్రవేశించి, సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భుస్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసమైన ఇతర చర్యలు చేపట్టదానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాధమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి నోటిఫికేషన్ లో చూపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాధమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణ పై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/-
ప్రత్యక డిప్యూటీ కలెక్టరీ (భూ.సే.)
యూనిట్. 1 ప్రాణహిత ప్రాజెక్ట్,
ఆసిఫాబాద్

సం/-
అదనపు కలెక్టర్
కుమురం భీం ఆసిఫాబాద్

సం/-
జిల్లా కలెక్టర్,
కుమురం భీం ఆసిఫాబాద్

DIPR RO NO.277-LA/PP/ADVT/PUB/2026-27 తేది 01/06/2026


# కాంగ్రెస్ నాయకుల దగ్గర తాళాలు కమ్యూనిటీ హాల్ లో చెత్తాచెదారం

**- నిరుప యోగంగా మహిళా మండలి భవనం,**
**- నీటి కొరతతో అల్లాడుతున్న ప్రజలు,**
**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 1, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు, సోమవారం కె.పి.హెచ్.బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రధానంగా గతంలో నిధులు మంజూరు అయిన జరుగుతున్న నూతన పైపు లైనులు ,రోడ్ల పనులు ఇతర అభివృద్ధి కార్యక్రమాలని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కూకట్పల్లి నియోజకవర్గం లో కేపిహెచ్.బి డివిజన్ కు వందల కోట్ల నిధులు మంజూరు చేయించి నిరుపేదలకు ఉపయోగపడేటట్లు అనేక కార్యక్రమాలు నిర్వహించుకున్నామని, ఇందులో ప్రధానంగా నాలుగో ఫేస్ లోఉంటున్న నిరుపేదలకు , ఇతర ప్రాంతాల వారికి ఉపయోగపడేటట్లుగా అత్యాధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, అడిగితే కాంగ్రెస్ నాయకుల దగ్గర తాళాలు ఉంచుకుని ఈ కమ్యూనిటీ హాల్ కు చెత్తాచెదారం బూజులు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదా అభివృద్ధి? నిరుపేదలకు తక్కువ రుసుముతో వారికి శుభకార్యాలు చేసుకునే విధంగా దీన్ని ఉపయోగించాలని ఉద్దేశంతో కట్టించామని,కనీసం అధికారులు కూడా కాంగ్రెస్ నాయకులకు భయపడి ఇలా ప్రజలకు ఉపయోగపడే ప్రాపర్టీలను నిర్వీర్యం చేస్తున్నారని,ఇప్పటికైనా ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. అలాగే మహిళా మండలి భవనం కూడా మహిళలకు ఉపయోగపడే విధంగా నిర్మించామని దాన్ని కూడా ఇదే స్థితిలో తీర్చిదిద్దారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నిరుపేదలకు మంచినీరు ఇబ్బంది రాకుండా పైపు లైనులు వాటర్ ట్యాంకులు నిర్మించడమే కాకుండా ఉచిత మంచినీటిని అందించామని,ఇప్పుడు నీటి కొరతతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పార్కులు, సిమ్మింగ్ పూల్స్ ఇండోర్ స్టేడియంలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటే కాంగ్రెస్ నాయకులు వాటన్నింటికీ బూజు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కనీసం ప్రజల గురించి కూడా ఆలోచించడం లేదని,తాను ఎప్పుడూ అభివృద్ధికి సహకరిస్తానని కానీ ఈ విధంగా చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అన్ని విభాగాల అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల పోలీసులకు అరుదైన గౌరవం

## సీఐ రాజవర్మకు 'శౌర్య పథకం'.. ఎస్సై కేశవ్‌కు 'కఠిన సేవా పథకం'




సిఐ రాజు వర్మ , సబ్ ఇన్స్పెక్టర్ కేశవ్

చర్ల, జూన్ 1 (విజన్ ఆంధ్ర): శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతిభ కనబరుస్తూ, ప్రజాసేవలో ముందుం టున్న చర్ల పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పురస్కారాలు వరించాయి. చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) బి. రాజవర్మకు ప్రతిష్టాత్మక 'శౌర్య పథకం', సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) కేశవ్‌కు 'కఠిన సేవా పథకం' దక్కాయి, జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది.

**మావోయిస్టు రహిత మండలంగా చర్ల సీఐ రాజవర్మ ప్రతిభ**

చర్ల సీఐగా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే రాజవర్మ తనదైన శైలిలో ముద్ర వేశారు, సమస్యాత్మక ప్రాంతమైన చర్ల మండలంలో మావోయిస్టు కార్యకలాపాలను సమర్ధవం తంగా కట్టడి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు, చర్లను 'మావోయిస్టు రహిత మండలం'గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తూ, నిరంతరం శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు విధుల నిర్వహణతో పాటు నిరుపేదలకు వైద్య శిబిరాలు, యువతకు క్రీడా సామగ్రి పంపిణీ, విద్యార్థులకు అవగాహన సదస్సులు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మనస్సులు గెలుచుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ప్రభుత్వం ఈ 'శౌర్య పథకం'తో సత్కరించింది

**సీఐ అడుగుజాడల్లో సేవలో ముందున్న ఎస్సై కేశవ్**

చర్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కేశవ్ , సీఐ రాజవర్మ ఆధ్వర్యంలో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సీఐ పిలుపునిచ్చిన ప్రతి సేవా కార్యక్రమంలోనూ ముందుండి నడుస్తూ, గిరిజన గ్రామాల అభ్యున్నతికి తోడ్పడుతున్నారు, ముఖ్యంగా యువత తప్పుదోవ పట్టకుండా వారికి తగిన కౌన్సిలింగ్ ఇస్తూ, సూచనలు, సలహాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు, క్లిష్ట పరిస్థితుల్లోనూ విధి నిర్వహణకు కట్టుబడి పనిచేస్తున్న ఆయన ప్రతిభను గుర్తిస్తూ ప్రభుత్వం 'కఠిన సేవా పథకం' ప్రకటించింది.

**ప్రజల, యువత అభినందనలు**

జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో అధికారికంగా ఈ పథకాలను అందుకోబోతున్న సీఐ రాజవర్మ, ఎస్సై కేశవ్‌లకు మండల ప్రజలు, విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు, ఈ పురస్కారాలు చర్ల పోలీసు యంత్రాంగానికి మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని పలువురు కొనియాడారు.

# 70 ఏళ్ల రైతు బాటకు కంచె, భూదాన్ భూమి అక్రమ కబ్జా.?

**- గోపులపూర్ రైతు పొలం**
**ల్యాండ్‌లాక్డ్: సాగు ఆగి ఆర్థిక కష్టాలు**
**- భూదాన్ భూములు అమ్మకం**
**చట్టవిరుద్ధం: కలెక్టర్‌కు ఫిర్యాదు**
**- రాత్రికి రాత్రే దారి మూసివేత**
**ఈజ్‌మెంట్ హక్కుల ఉల్లంఘన**



జడ్చర్ల, జూన్ 1, (విజన్ ఆంధ్ర):భూదాన్ భూమిని కొన్నామంటూ కొందరు వ్యక్తులు తరతరాలుగా వాడుకలో ఉన్న రైతు దారిని రాత్రికి రాత్రే మూసివేయడంతో గోపులపూర్‌కు చెందిన యువ రైతు శశాంక్ జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారింది. గోపులపూర్ గ్రామానికి చెందిన శశాంక్ బాదిమికి సర్వే నంబర్ 182లో 2 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి వెళ్లేందుకు గంగాపూర్ పరిధిలోని సర్వే నం. 982 భూదాన్ భూమి గుండా 70 ఏళ్లుగా దారి ఉంది. భూదాన్ బోర్డు పరిధిలోకి వచ్చాక కూడా ఎలాంటి అడ్డంకి లేదు. కానీ ఇటీవల కొందరు ఆ భూమి తమదంటూ దారిని పూర్తిగా మూసేసి కంచె వేశారు. దీంతో రైతు భూమి నాలుగు వైపులా బంద్ అయి ల్యాండ్‌లాక్డ్ అయ్యింది. వ్యవసాయ సీజన్‌లో దారి బంద్ కావడంతో ట్రాక్టర్లు, యంత్రాలు వెళ్లడం లేదు. విత్తనాలు, ఎరువులు తీసుకెళ్లలేక, కూలీలు పొలానికి రాలేక శశాంక్ తీవ్రంగా నష్టపోతున్నాడు. పండిన పంటను కూడా బయటకు తెచ్చే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నాడు. తెలంగాణ భూదాన్ యజ్ఞ చట్టం ప్రకారం భూదాన్ భూములను అమ్మడం, కొనడం పూర్తిగా చట్టవిరుద్ధం. ఆ రిజిస్ట్రేషన్లే చెల్లవు. ఇండియన్ ఈజ్‌మెంట్స్ యాక్ట్ 1882 ప్రకారం తన భూమికి వెళ్లే దారి హక్కు ప్రతి రైతుకూ ఉంటుంది. 70 ఏళ్ల దారిని ఏకపక్షంగా మూసేయడం నేరం. బాధితుడు శశాంక్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చాడు. రెవెన్యూ అధికారులు విలేజ్ మ్యాప్‌లు, పాత రికార్డులు పరిశీలించి చారిత్రాత్మక దారిని పునరుద్ధరించాలని కోరుతున్నాడు. ఒక చిన్న రైతు బతుకుదెరువు కోసం న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పారంభోత్సవాలు

## లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ప్రజాప్రతినిధులు, అధికారులు




నిజామాబాద్, జూన్ 01 : (విజన్ ఆంధ్ర )ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహ ప్రవేశాల మహోత్సవం నిజామాబాద్ జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆసిఫాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసిన నేపథ్యంలో, నిజామాబాద్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోనూ ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను అభినందిస్తూ, వారిచే సంప్రదాయబద్ధంగా గృహ ప్రవేశాలు చేయించారు. ఇందులో భాగంగానే మోపాల్ మండలం కులాస్ పూర్ లో చిక్కాల లక్ష్మి, రామడుగు సాయమ్మ, ఎస్. మేఘన, బి.ముత్తెన్న అనే లబ్ధిదారుచే నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సామూహిక గృహ ప్రవేశాలు చేయించారు. రంగురంగుల పూలతో, మామిడి తోరణాలతో, అందమైన రంగవల్లులతో ఇందిరమ్మ ఇళ్లను చూడచక్కని రీతిలో లబ్ధిదారులు ముస్తాబు చేసుకుని తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృత్ఞతలు తెలియజేశారు. ఆర్మూర్ నియోజకవర్గంకు సంబంధించి డొంకేశ్వర్ మండలం అన్నారంలో స్థానిక శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ లబ్దిదారులచే గృహ ప్రవేశాలు చేయించారు. అదేవిధంగా బోధన్ నియోజకవర్గం పరిధిలోని నవీపేట, ఎడపల్లి, బోధన్, బోధన్ రూరల్, వర్ని మండలాల్లో, నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ కు సంబంధించి 8వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ,గ్రామ గ్రామాన లక్ష ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించుకోవడం ఎంతో గొప్ప విషయం అని, ఇది తెలంగాణ పండుగ అని అభివర్ణించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తోందని అన్నారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోందని గుర్తు చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే ప్రభుత్వ తోడ్పాటుతో దాదాపు వెయ్యి ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. కులాస్ పూర్ గ్రామానికి మొదటి విడతలో 47 గృహాలు మంజూరు చేశామని, ప్రస్తుతం మలి విడతలో అర్హులైన మరింత మందికి మంజూరు చేస్తామని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ కూడు, గూడు, గుడ్డ కనీస అవసరాలని గుర్తించిన ప్రభుత్వం ఈ దిశగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, నాణ్యతతో కూడిన ఇందిరమ్మ చీరలు అందిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, సామాజిక న్యాయాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని కొనియాడారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 3304 ఇళ్లలో గృహ ప్రవేశాలు జరుపుకుంటున్నామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, అర్హులైన వారికి ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. వివిధ దశలలో నిర్మాణాలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని, బిల్లులను ప్రభుత్వం వెంట వెంటనే మంజూరు చేస్తోందని అన్నారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అందుకే అన్ని సంక్షేమ పథకాలను వారి పేరిటే మంజూరు చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి ధృవ పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ బాడ్సీ శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, హౌసింగ్ అధికారులు రాజ్యలక్ష్మి, నివర్తి, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, గ్రామ సర్పంచ్ జనార్ధన్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో జున్ 1 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో సహకరించాలని సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి



కొత్తగూడెం బ్యూరో, జూన్ 02 (విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగిన చర్యల కోసం ఎండార్స్ చేశారు.
అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డీఆర్వో పద్మావతిలతో కలిసి ప్రజల వినతులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన పరేడ్ గ్రౌండ్



నిజామాబాద్, జూన్ 01 :( విజన్ ఆంధ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో లోటుపాట్లకు తావులేకుండా, పరేడ్ మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం

పెబ్బేరు, మే జూన్ 1( విజన్ ఆంధ్ర ) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం ప్రారంభోత్సవ వేడుకలు వైభవం గా జరిగాయి. సోమవారం పెబ్బేరు మండలం తోమలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరేష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, గ్రామ మాజీ సర్పంచ్, సురేందర్ రెడ్డి, బుర్రమోని రాములు యాదవ్, వార్డు సభ్యులు ఉమేష్ గౌడ్, గట్టమ్మ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగన్న యాదవ్, రమేష్, అశోక్, రాముడు, మహిళా సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు సొంతింటి భాగ్యం కల్పించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక

తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 9440897445, 8074636674

మంగళవారం 02 జూన్ 2026 | సంపుటి: 28 సంచిక: 63 | Tuesday 02 June 2026 | Vol.No 28 Issue No .63 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

- కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల



మిగతా5లో..

## టెట్ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదల

- జూన్ 16 నుంచి జూన్ 22 వరకు పరీక్షలు

హైదరాబాద్,జూన్1 : తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2026 షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 16 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2 గంటల నుంచి 4:30 గంటల వరకు ఉంటుంది. పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షల తేదీలతో పాటు ఉత్తీర్ణత ప్రమాణాలను కూడా మిగతా5లో..

## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?
- తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా
- బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట,జూన్1 : ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు మిగతా5లో..

## ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే
- ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టిఆర్‌ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక




హైదరాబాద్,జూన్1 : ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా మిగతా5లో..

# నదీజలాల పై రాజీ లేకుండా చూడాలి

- అంతరాష్ట్ర జలాలను ప్రొరేటా ప్రకారం డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి...
- వర్షా కాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి
- పంట మార్పిడి.. పంటల వైవిధ్యతపై రైతులకు అవగాహన కల్పించాలి...
- హైదరాబాద్ నగరంలో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి
- తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు...
- సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగాలి.
- వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి





హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా జలాలు దక్కేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్ర జలాల్లో ప్రోరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జల విద్యుదత్పత్తికే మహారాష్ట్ర వినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ మనం సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరి నది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా మిగతా5లో..

# ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం
- అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్
- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- మహా సిఎంకు తెలంగాణ అంటే చిన్నచూపు
- తుమ్మిడిహట్టి గురించి లేఖ రాస్తే స్పందనేదీ
- జిల్లా పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిఎం రేవంత్







ఆదిలాబాద్,జూన్1 : ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం.. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలు లేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలనుకుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం మిగతా5లో..

## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు
- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన పోలీసులు

మిగతా5లో..

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

తెలంగాణ ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్,జూన్1 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మిగతా5లో..

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి



న్యూఢిల్లీ,జూన్1 :రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. మిగతా5లో..

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై అసత్య ప్రచారాలు


- ఇది ఎప్పుడూ ఉండేదే అన్న ఛైర్మన్ బుర్రా
- ఈ నెలలో 5 నుంచి 6 నోటిఫికేషన్లు విడుదల చేస్తాం
- ప్రస్తుతం 3,800 ఉద్యోగ పోస్టుల భర్తీకి అనుమతులు

మిగతా5లో..




## పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

- నేటి నవనిర్మాణ సభకు అనుమతి నిరాకరణ






హైదరాబాద్, జూన్1 : జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ మిగతా5లో..

## ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించాలి

- అందుకు ప్రతి కార్యకర్తా కృషి చేయాలి,
- తునిలో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు

### పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

- పేదరికం లేని సమాజమే తన లక్ష్యం
- తునిలో పెన్షన్లు పంపిణీలో సిఎం చంద్రబాబు

కాకినాడ,జూన్1 :ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. 'పార్టీయే సుప్రీం.. కార్యకర్తే నాయకుడు' అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ పార్టీ సైనికుడిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. తునిలో టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన మిగతా5లో..



## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ

- రైల్వే జోన్ కల సాకారమయ్యింది,
- రైల్వేజోన్ రాకతో ఉత్తరాంధ్రకు మహర్దశ
- ఇఛ్చాపురం సంబరాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్

శ్రీకాకుళం,జూన్1 : ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక.. రైల్వే జోన్ సాకారమైందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితమే దక్షిణ కోస్తా రైల్వే అని తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపై ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జోన్ ఏర్పాటుతో లక్షలమంది ప్రయాణికులకు లబ్ధి మిగతా5లో..



విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# తెలంగాణ మేధావులు ఆలోచించాలి !

తెలంగాణ ఆవిర్భావంపై మేధావులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆవిర్భావం తరవాత తెలంగాణ లక్ష్యాలను సాధించిందా అన్నది లెక్కలు వేయాలి. ఉమ్మడి ఎపిలో ఉన్న పరిస్థితులకన్నా ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా సాధించిన పురోగతి అంటూ ఏమీ లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్ కట్టుతప్పింది. నీళ్లు లేవు. నిధులు, నియామకాలు మాత్రం పాలక పార్టీలకు చేరాయి. మృత్యువు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానన్న కెసిఆర్ కుటుంబం బాగుపడింది. ఆయనను నమ్ముకుని నడిచిన వారు బాగుపడ్డారు. తరవాత కాంగ్రెస్ అధికారం చేపట్టాక ఇప్పుడు, ఆ పార్టీ నేతలు బాగు పడ్డారు. వారిలో కొందరికి పదవులు వచ్చాయి. కానీ కోరుకున్న తెలంగాణ మాత్రం సాకారం కాలేదు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారు మౌనం దాల్చారు. ఆయన ఓ ఎమ్మెల్సీ పదవితో పెదవి విప్పడం లేదు. ఇప్పుడు మేధావులు మరోమారు గళం విప్పాల్సిన సమయమిది. ఎందుకంటే జనం కోరుకుని త్యాగాలు చేస్తే, రాజకీయ నాయకులు అధికారం అనుభవిస్తున్నారు. పదవులు చేపట్టారు. అంతే తప్ప మరోటి కాదన్నది నగ్న సత్యం. అన్నింటికి మించి తెలంగాణ అప్పులపాలయ్యింది. లక్షల కోట్లు అప్పులు చేసి సాధించింది శూన్యం. రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు మాత్రమే బాగుపడ్డారు. అప్పులు తీర్చే మార్గం కనపడడం లేదు.

సంక్షేమం పేరిట చేస్తున్న కిలో రూపాయి బియ్యం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంట్ మాత్రమే అభివృద్ధి కాదు. దీంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటే సరిపోదు. సంక్షేమ హాస్టళ్లు దినదినగండంగా సాగుతున్నాయి. విద్య, వైద్య రంగంలో అభివృద్ధి జరగడం లేదు. ప్రవైటు విద్యారంగం, వైద్యరంగం మాఫియాలా తయారయ్యింది. ఇవన్నీ పెద్ద సమస్యలే. వీటిని పరిష్కరించడం లేదు. అటు ఎపి కూడా అప్పుల్లో కూరుకు పోయింది. అమరావతి నిర్మాణం ప్రహసనంఆ సాగుతోంది. పోలవరం అంచనాలు పెంచుకుంటూ దోచుకుంటున్నారు. తెలంగాణలో కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్ట్ చేపట్టి దోపిడీకి గురి చేశారు. భూములు మాయం అవుతున్నాయి. ఇసుక మాఫియా, మట్టి మాఫియా, గ్రనూట్ మాఫియాలు చెలరేగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెద్దగా అభివృద్ధి పనులు చేయలేక పోతోంది. నిష్పాక్షికంగా గమనిస్తే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయి. ముందుగా ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఉద్యోగులు లంచం ముట్టనిదే ఫైలు కదల్చడం లేదు. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్ పాలనను ప్రజలు చూశారు. అప్పుడు అధికారం అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతం అయి ఉండేది. ప్రభుత్వం అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే ప్రభుత్వం అన్న అభిప్రాయం ప్రచారం చేశారు. అభివృద్ధి పేరుతో నయవంచన చేశారు.

చెరువుల బాగుపడకున్నా, ఇంటింటికీ నల్లారాకున్నా ఊదరగొట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష ఎకరాలని నమ్మించారు. ఇవన్నీ ఎత్తి చూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కూడా పెద్దగా ప్రభావం చూపట్టలేకపోతున్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటం చేస్తున్నారు. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఇది ప్రజల చేతుల్లో ఉన్న నిర్ణయం. తెలంగాణలో గణనీయమైన మార్పు చేఇస, ప్రల జీవితాలు మర్చగలిగిన నాడే ప్రజలు మరోమారు అధికారం కోసం ఆలోచిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా తెలంగాన ప్రజల జీవితాల్లో ఏ మార్పు తీసుకుని వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇప్పటికీ మంత్రి పదవుల కోసం చాలామంది వెంపర్లాడుతున్నారు. ప్రస్తుతానికి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఒక్కరే బయటపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఇప్పటికే రెండున్నరేళ్లు గడుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ పురోగతికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రకటించలేదు. కొత్తగా ఉద్యోగాల కల్పనకు గట్టి చర్యలు తీసుకోవాలి. సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోళ్ల ప్రహసనం లేకుండా చేయగలగాలి. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పినా ఇప్పటికీ అతీగతీ లేదు. ఇప్పుడు కేశవరావు కమిటీ ఏం చేస్తుందో చూడాలి. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా చూసుకోవాలంటే అనేక పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం ప్రచారం అవుతోంది. రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో దీనిపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్నామా లేదా అన్నది చూడాలి. మరోవైపు కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా సాగుతోంది. ఇవన్నీ అధిగమించి తెలంగాణ అభివృద్ధికి నడుం బిగిస్తే రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారు. లేకుంటే అందరిలాగే ఆయన చరిత్రా మట్టిలో కలుస్తుంది. ఇవన్ఈన గమనించి కూడా మేధావి వర్గం మౌనంగా ఉంటోంది. వీటిపై గళం ఎత్తాలి. తెలంగాణ పునర్నిర్మాణం కోసం ముందుకు రావాలి. లేకుంటే మళ్లీ దగపడుతుందని గుర్తించాలి.

# రాళ్ల వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిపేయాలి

**- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల పట్టణంలోని రాళ్ళ వాగు పై 100 ఫీట్ల వెడల్పు తో నిర్మాణం చేపడుతున్న పై వంతెన నిర్మాణ పనులను వెంటనే నిలిపేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. సోమవారం సన్ సిటీ కాలనీ ప్రజలతో కలిసి రఘునాథ్ వెరబెల్లి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాళ్లవాగు పై కొత్తగ నిర్మిస్తున్న ఫ్లై వే బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాళ్ల వాగు పై భారీ ఎత్తున బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వలన సన్ సిటీ లో నివాసం ఉంటున్న 200 పైగా కుటుంబాలకు రోడ్డు సదుపాయం లేకుండా పోతుందన్నారు. ఈ ప్రాంతంలో భారీ వంతెన అవసరం లేనప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కమీషన్ల కోసం భారీ వంతెన నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. కార్మెల్ స్కూల్ వద్ద రాళ్ళ వాగు పై ఎలాగయితే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారో అదే విధంగా అంతే ఎత్తు తో ఆక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పనులు నిలిపేసి స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబాలతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కస్తూరి నాగరాజు,నాయకులు అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, మెట్టుపల్లి జయ రామ రావు, నాంపల్లి శ్రీనివాస్, అడే ప్రేమ్ సింగ్, నాగుల రాజన్న, తుల పెద్దన్న, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి..



సూర్యాపేట జూన్ 01:(విజన్ ఆంధ్ర) : యువత ఉద్యోగాల కే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో రాణించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ కార్ వాష్ షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోనూ రాణించి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడం తో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకొని ఆధునిక వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు పట్టుదల, కృషితో పెద్ద సంస్థలుగా ఎదుగుతాయని తెలిపారు. రాయల్ కార్ వాష్ షాపు ఏర్పాటు చేసిన యువకులను అభినందిస్తూ, వారి వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి,ఫారుక్,సంద్రపాటి విజయ్ కుమార్, కొనతం రాజేష్ రెడ్డి,నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్, మద్దేబోయిన తిరుమలేష్, బండారు వెంకన్న, కొత్తపల్లి వెంకన్న, నబి ఖాన్, అఖిల్, మథిన్, సైదా ఖాన్, నిర్వాహకులు ఎండి హిరీష్, ఎండి ఆదిఫ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,**




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 1, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టరు (122) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ, ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నేటి నుండి జూన్ 12వ తారీకు వరకు నిర్వహించాలని పోస్టల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 జూన్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా నేటి నుండి జూన్ 12వ తేదీవరకునిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుపుతూ మరియు అడవులు వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుండి 12వ తేదీ వరకు అటవీశాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిచేప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, భాగస్వాములై పర్యావరణ పరిరక్షణ, మరియు అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు పాటుపడాలని, అటవీ శాఖ అధికారులు పర్యావరణ పరిరక్షణలో అడవులు, వన్యప్రాణుల, ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించార ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు, ఇతర అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# అధిక జ్యేష్ట మాసం హోమాలు

- 2026 మే 17 ఆదివారం నుండి జూన్ 15 సోమవారం వరకు
- సుదర్శన హోమం మాన్ని సూక్తి హోమం మహాలక్ష్మి హోమం
- హోమంలో పాల్గొన్న ఆరుగురు పుణ్య దంపతులు
- మాచన్నగారి వనజ మాచన్నగారి గైబులు, గోదావరి పుష్పలత గోదావరి వెంకటేశం, భక్తులు ఊరడి ఉమారాణి ఊరడి నవ్యత
- ఆలయ వేద పండితులు అనంతగిరి ఆచార్యులు వేదం మంత్రోచ్ఛారణలతో హోమాల నిర్వహణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 30 ( విజన్ ఆంధ్ర ) : అచ్యుతం కేశవం రామ నారాయణం ! కృష్ణ దామోదరం వాసు దేవం హరిం । శ్రీధరం మాధవం గోపికా వల్లభం ! జానకీ నాయకం రామ చంద్రం భజే ॥అచ్యుతం కేశవం సత్యభామాధవం ! మాధవం శ్రీధరం రాధికా రాధితమ్ ! ఇందిరామందిరం చేతసా సుందరం ! దేవకీనందనం నందజం సందధే ॥ అధిక మాసంలో భౌతిక సుఖాల కంటే ఆధ్యాత్మిక పూజలు, జపం, దానధర్మాలకు విశేషమైన ప్రాముఖ్యత ఉంది. శ్రీమన్నారాయణుడిని పూజించడం వల్ల అనంతమైన ఫలితాలు లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. 2026 మే 30 శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఆలంపల్లి గ్రామంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఆలయంలో అధిక జ్యేష్ఠ మాసం హోమాలలో ఆరుగురు పుణ్య దంపతులు పాల్గొన్నారు. మాచన్నగారి వనజ మాచన్నగారి గైబులు, గోదావరి పుష్పలత గోదావరి వెంకటేశం, పురం సౌజన్య పురం గిరీష్, కందూరి స్వాతిప్రియ కందూరి సాయి కిషోర్, కుంచం విజయలక్ష్మి కుంచం శ్రీనివాస్, లగిశెట్టి స్వప్న లగిశెట్టి చరణ్ లచే హోమ పూజకైంకర్యాలను ఆలయ ధర్మకర్త వంశపరి నాలాపురం పద్మనాభం, ఈఓ టి నరేందర్, ఆలయ పూజారి అనంతగిరి ఆచార్యులు నిర్వహించారు. మాచన్నగారి సౌమ్య మాచన్నగారి సౌజన్య ఊరడి నర్సిములు ఊరడి ఉమారాణి ఊరడి నవ్యత పాల్గొన్నారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, వైశాఖ మాసం తర్వాత జ్యేష్ఠ మాసం వస్తుంది. అయితే సూర్య సిద్ధాంతం, బ్రహ్మ సిద్ధాంతం తదితర గ్రంథాల ప్రకారం, ఏ చాంద్రమాసంలో సూర్య సంక్రాంతి కనిపించదో ఆ కాలాన్ని 'అధిక మాసం'గా పరిగణిస్తారు. దీన్నే పురుషోత్తమ మాసం అని కూడా అంటారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ఒక ఏడాదికి 365 రోజులు 6 గంటల 11 సెకన్లు. అయితే ఒక చాంద్రమానం ప్రకారం ఒక ఏడాదికి 354 రోజుల సుమారు 9 గంటలు మాత్రమే ఉంటుంది. ఈ రెండు మాసాల మధ్య సమన్వయం కల్పించేందుకు భారతీయ శాస్త్రకారులు 'అధిక మాస' వ్యవస్థను రూపొందించినట్లు ప్రముఖ పండితులు "చింతాడ మణికంఠ స్వామి" ఉవాచ. ఈ అధిక మాసాన్ని పురుషోత్త మాసం అని కూడా అంటారు. ఈ కాలంలో ప్రతిరోజూ స్నానం చేసిన అనంతరం మీ శక్తి, సామర్థ్యాల మేరకు దానధర్మాలు చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఆలంపల్లి గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

**- నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం**


**- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 01 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని మదనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బిళ్ళ పాటి విజయ లక్ష్మీతో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. మైలార్ దేవరంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. గొట్టిముక్కల గ్రామంలో గ్రామ సర్పంచ్ సుద్దగళ్ల సంగీతా లింగమయ్యతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, రైతులకు స్ప్రింక్లర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు. పులుసు మామిడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు. కోటాలగూడ గ్రామంలో డ్వాక్రా మహిళ భవనం, సర్పన్ పల్లిలో నూతనంగా కట్టిన ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...వికారాబాద్ నియోజకవర్గమును అభివృద్ధి చేసే బాధ్యత తనదని అన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకు వస్తున్నామని చెప్పారు.గ్రామాలలో పల్లె దవాఖాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు.అనంతరం గొట్టిముక్కల గ్రామంలోని పలు సమస్యలను గ్రామ సర్పంచ్ సుద్దగల్ల సంగీత లింగమయ్య స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు.దానికి స్పీకర్ సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలు పరిష్కరిస్తామని,గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిళ్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఆర్ టి ఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్,వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్,వైస్ చైర్మన్ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 105 దరఖాస్తులు

**- ప్రజావాణి దరఖాస్తులను ఆయా డివిజన్ పరిధిలోనే సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలి**



కామారెడ్డి బ్యూరో జున్ 1 (విజన్ఆంధ్ర) : కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా డివిజన్ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత డివిజన్ కార్యాలయాల్లోనే సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు.చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం అనవసరంగా వ్యయప్రయాసలకు వ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావద్దు,స్థానిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ఇన్‌చార్జ్) ఎన్.వి. గిరి, జిల్లా పరిషత్ సీఈఓ చందర్‌లతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 105 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్లలో గురై జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని, స్థానిక స్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ప్రజావాణిలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల వద్ద నిషేధిత వస్తువుల అమ్మకాలపై పోలీసుల కొరడా.




ములుగు జూన్ 01, విజన్ ఆంధ్ర ప్రతినిధి : విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో నిషేధిత వస్తువుల అమ్మకాలపై ములుగు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం ఇంచర్ల, జంగాలపల్లి గ్రామాల్లో నార్కోటిక్స్ డాగ్ సహాయంతో కిరాణా షాపులపై ములుగు ఎస్సై ఉపేందర్ రావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలోపు ఉన్న కిరాణా షాపుల్లో నిల్వ ఉంచిన సిగరెట్ ప్యాకెట్లను పోలీసులు సీజ్ చేశారు. సీఓటీపీఏ చట్టం ప్రకారం విద్యా సంస్థల చుట్టూ 100 మీటర్ల పరిధిలో సిగరెట్, బీడీ, గుట్కా, మద్యం వంటి మత్తు పదార్థాలు విక్రయించడం నేరమని షాపు యజమానులకు ఎస్సై ఉపేందర్ రావు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, పేకాట క్లబ్బులపై సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, అందించిన సమాచారం ఆధారంగా కేసు నమోదైనచో తగిన బహుమతి అందజేస్తామని ఎస్సై తెలిపారు.

# కామారెడ్డి జిల్లా మత్స్య శాఖ అధికారిగా లయబ్ మొయినుద్దీన్



కామారెడ్డి బ్యూరో జున్ 1 (విజన్ఆంధ్ర) : మత్స్య శాఖ అధికారిగా లయబ్ మొయినుద్దీన్ ఎఫ్ ఏ సి గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించిన దృశ్యం.

## జిల్లా ఆడిట్ అధికారిగా సిహెచ్ బాలరాం



కామారెడ్డి బ్యూరో జున్ 1 (విజన్ఆంధ్ర) :సిహెచ్ బాలరాం జిల్లా ఆడిట్ అధికారిగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు.

## సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారిగా వరగంటి శాస్త్రి నియామకం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 01 జూన్ జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా నియామకమైన వరగంటి శాస్త్రి బాధ్యతలను స్వీకరించిన అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ కె. హైమావతి గారినిమర్యాదపూర్వకంగా కలిసిమొక్కనుఅందజేశారు. ఈసందర్భంగా జిల్లాలో పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన శ్రీనివాస్ రెడ్డి స్థానంలో ఈయన హైదరాబాద్ ఆర్జెడి కార్యాలయం నుండి బదిలీపై జిల్లాకు విచ్చేశారు. నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వరగంటి శాస్త్రికి విద్యాశాఖ కార్యాలయ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

## బదిలీపై వెళ్లిన మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ రాజా మనోహర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించిన రాజా మనోహర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు బదిలీపై వెళ్లారు. కరీంనగర్ నుండి మంచిర్యాల కు డిప్యూటేషన్ పై బదిలీపై వచ్చి అసిస్టెంట్ కమిషనర్ గా పూర్తి భాధ్యతలు చేపట్టారు. తిరిగి ప్రభుత్వం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు అసిస్టెంట్ కమిషనర్ గా బదిలీ చేశారు. బదిలీపై వెళ్లిన రాజా మనోహర్ ను కమిషనర్ జి. అన్వేష్, సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ సొల్లూరి కరుణాకర్, టిపివో, టిపిఎస్ సంపత్ కుమార్, శ్యామ్ సుందర్ తదితరులు ఉన్నారు. **బదిలీపై వచ్చిన సానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్.** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా సునీల్ కుమార్ బదిలీపై వచ్చారు. సునీల్ కుమార్ పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ లో విధులు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు సానిటరీ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు. అదేవిదంగా హెల్త్ అసిస్టెంట్ గా పనిచేసిన ఇర్ఫాన్ బెల్లంపల్లి కి బదిలీ కాగా బెల్లంపల్లి లో పనిచేసిన సొల రాజు మంచిర్యాల కు బదిలీపై వచ్చారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా



హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 1 (విజన్ ఆంధ్ర) ఇటీవల జరిగిన బదిలీల్లో హన్మకొండ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తూ జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయిన ఇసంపెల్లి జోనా సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్‌ను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇసంపెల్లి జోనాకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. నగరాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలి


### జోగిపేట్ ఏరియా ఆసుపత్రి, తాలేల్మ, నేరేడిగుంట పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ



నంగారెడ్డి బ్యూరో,జూన్: 01(విజన్ ఆంధ్ర) జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారుసోమవారం ఆమె జోగిపేట్ ఏరియా ఆసుపత్రితో పాటు తాలేల్మ, నేరేడిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు.

## ఉద్యోగుల నుంచి ఈహెచ్‌ఎస్ చందా వసూలు నిలిపివేయాలి

### -తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల స్టేట్ జేఏసీ



హైదరాబాద్, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : ఈహెచ్‌ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుంచి 1.5 శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ(జేఏసీ) చైర్మన్ తిరుగతం ప్రభాకర్, కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో-కన్వీనర్లు ఎస్.దేవేందర్, బత్తుల మురళీధర్ గౌడ్, టి.హరికిషన్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన జేఏసీ రాష్ట్ర సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లలో మెజారిటీ ఈహెచ్‌ఎస్ చందాకు వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. పూర్తి స్థాయి చర్చ లేకుండానే ఉద్యోగుల వాటాగా 1.5 శాతం చందా మినహాయింపు నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ పొరపాటని విమర్శించారు. 2006లో ఏర్పాటైన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. త్వరలో అన్ని భావసారూప్య సంఘాలతో చర్చించి విస్తృత కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈహెచ్‌ఎస్ అమలుపై ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఉద్యోగుల మనోభావాలను గౌరవించి చందా మినహాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం జిల్లా బ్యూరో, జూన్ 1(విజన్ ఆంధ్ర): ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యు లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు చెక్కులు అందజేత



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జూన్ 1, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను రెండవ విడత విడతగా, 19726.5 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన రైతులకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ 157 కోట్ల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. తమ భూమికి చదరపు గజం లక్ష రూపాయలుగా ధర నిర్ణయించడంలో కలెక్టర్ చొరవ తీసుకున్నారని, రైతులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. తమ భూమి చదరపు గజం లక్ష రూపాయలుగా ధర నిర్ణయించడంలో చొరవ తీసుకున్న కలెక్టర్ ను తమకు చెక్కులు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎస్ డి సి ఎల్ మాలతిని శాలువాతో రైతులు సన్మానించారు.

## ఐదుగురు దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్ల పంపిణీ

### సత్వర స్పందనతో సమస్యకు పరిష్కారం చూపిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

### కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు



రాజన్న సిరిసిల్ల బ్యూరో , జూన్ 1 (విజన్ ఆంధ్ర): దివ్యాంగుల సమస్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మానవతా దృక్పథంతో స్పందించి ఐదుగురు దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లను అందజేశారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)కు వచ్చిన కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మి, తిప్పాపూర్‌కు చెందిన నాగుల అశోక్, సుద్దాలకు చెందిన కుడుకల దేవయ్య, నిమ్మపల్లికి చెందిన ఇద్దగిరి లక్ష్మణ్, తంగళ్లపల్లి మండలం నర్సిములపల్లికి చెందిన సోమురెడ్డి రాజుతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను గుర్తించిన కలెక్టర్ వెంటనే స్పందించి వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదుగురు లబ్ధిదారులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లతో పాటు హెల్మెట్లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ తమ సమస్యను అర్థం చేసుకుని తక్షణమే సహాయం అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిపాలన మానవతా దృక్పథంతో స్పందించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట , జూన్ 1 (విజన్ ఆంధ్ర) శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్“ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్, జూన్ నెల 30 వరకు అమల్లో ఉ న్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావే శాలు, ఊరేగింపులు, ధర్నా లు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమా లు, బహిరంగ సభలు, ప్రజ లు గుమ్మిగుడి ఉండే విధం గా కార్యక్రమాలు నిర్వహించ డానికి సన్నాహాలు చేయరా దని తెలిపారు. అనుమతు లు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్ప వని తెలిపారు. ప్రజా జీవనా నికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తి గా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అన వసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపా రు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధ నలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్య క్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసు కునే అనుమతులు తీసుకో వాలని ఎస్పి కోరారు.

## ఎస్ ఐ ఆర్ పై సి ఎం వ్యాఖ్యలు అనుచితం

### -కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



నారాయణపేట , జూన్ 1 ( విజన్ ఆంధ్ర) స్వయం ప్రతిపత్తి కలిగిన దేశ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ పై రాష్ట్ర ముఖ్యమంతి అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ అన్నారు. శనివారం ఉట్కూర్ లోబి బిజేపి నాయకులు దొబ్బలి హనుమంతు, మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్, ఉట్కూర్ గ్రామ సర్పంచ్ రుక్మిణి భరత్ కుమార్ లతో కలిసి విలేకరులతో మాట్లాడి నారు. సి ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం ఎస్ఐఆర్ విషయంలో సమీక్షిస్తూ భారతీయ జనతా పార్టీ తమ వ్యతిరేక ఓట్లను తొలగించడానికి ఎస్ఐఆర్ ను నడుపుతున్నారని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి మనుషులు ఈ విధంగా మాట్లాడడం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులను జిల్లా కలెక్టర్లను తప్పుదోవ పట్టించ డానికి ఉద్దేశించి మాట్లాడు తున్నట్లు అనిపిస్తుందని అన్నారు. వారు కల్లుండి చూడలేని కబోధుల లాగా దాదాపు 70శాతం సమగ్ర ఓటర్ లిస్ట్ సవరణ కార్యక్ర మం పూర్తయిన దశలో మిగి లిన సవరణ కార్యక్రమంలో మన రాష్ట్రం తో పాటు కర్ణా టక దక్షిణ రాష్ట్రాలు ఉండడం ఈ సందర్భంగా వారు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లను ఎన్నికల కమిషన్ అధికారులను ఉద్దేశించి సమీక్ష పేరిట ఎస్ఐఆర్ పైన నీలి నీడలు వ్యాపించే విధంగా మాట్లాడడం విచారకరమని అన్నారు. వారిని పక్కదారి పట్టించి ఉన్న దొంగ ఓట్లను కొన సాగించడం,కొత్తగా దొంగ కోట్లను చేర్పించడం కోసం కుటిల యత్నాలనీ అన్నారు. ఇటీవల కాలంలో అస్సాం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో తీసివేయబడిన అక్రమ చొరబాటు దారుల ప్రయాణం మన తెలంగాణ కర్ణాటకలో దారి పట్టిన విషయం మనకు అందరికీ తెలిసిందేనని వారికి సహకరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మాటలు తెలియజేస్తున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వ కుట్రల ను సాగనీయకుండా బూత్ లెవెల్ ఏజెంట్లు జాగ్రత పడి ఎస్ ఐ ఆర్ సమగ్రంగా జరిగేలా కృషి చేయాలని కోరారు.

## రైతు కూలీ సంఘం రాష్ట్ర సభలను విజయవంతం చేయాలి బోనాల స్వామి



సిద్దిపేట, జూన్ 1: రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనాల స్వామి పిలుపునిచ్చారు. రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆదివారం సిద్దిపేట జిల్లా ప్రెస్ క్లబ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలనువ్యతిరేకించాలని అన్నారు. అడవులు, భూములు, ఖనిజాలు, నీటి వనరులు, గుట్టలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాస్వామిక శక్తులు పెద్ద ఎత్తున రాష్ట్ర సభల్లో పాల్గొని వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈసదస్సుహైదరాబాద్‌లోని కాచిగూడ తుల్జాభవన్‌లో జరగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోపీడీఎస్‌యూ(విజృంభన) జిల్లా కన్వీనర్ పోచంపల్లి రాజేష్, రాష్ట్ర నాయకులు విష్ణు, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక కన్వీనర్ వంగల సంతోష్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్(డిఎంజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్ నాథ్ ఎల్ ఏఐఎస్ఎఫ్‌యు రాష్ట్ర కమిటీ సభ్యులు మహమ్మద్ షాదుల్లా, రైతు కూలీ సంఘం నాయకులు ఏం. ఏల్లంమేకల రాములు, బాలన్న, మహేందర్, నాంపల్లి, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూన్ 1తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి సిద్దిపేట జిల్లాకు చెందినగూడూరు శ్రీనివాస్ ను వరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణఆచార్యులు. ఈ మేరకు గూడూరు శ్రీనివాసును జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గౌరవపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలుతెలియజేశారుసింగోజుమురళీకృష్ణఆచార్యులు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు శ్రీనివాస్ కు లభించిన హోదా వల్ల కేవలం పద్మశాలి కులస్తులే కాకుండా బడుగు,బలహీన వర్గాల వారు కూడా తమ సమస్యలుపరిష్కరించుకోవడానికి శ్రీనివాస్ సేవలు ఉ పయోగపడతాయని ఈ విషయంలో ఆయా వర్గాల వారికి తాను కూడా అండగా నిలుస్తానని చెప్పారు. అనంతరం పద్మశాలి కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి సమాజంతో పాటు బడుగు బలహీనవర్గాలఅభ్యున్నతికి తన చేతనైన సహకారం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయా వర్గాల ప్రజలసమస్యలుమంత్రులు,నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా పాటుపడతానని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ భోగి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన రాజు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా రాజు సోమవారం భాధ్యతలు చేపట్టారు. ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన రాజు ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు బదిలీ పై వచ్చారు. గతంలో రాజు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారు. బదిలీ పై వచ్చిన రాజు ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ సొల్లూరి కరుణాకర్, టి పి వో, సంపత్ కుమార్, టి పి ఎస్, శ్యామ్ సుందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో,జూన్: 01(విజన్ ఆంధ్ర) ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- 87 మందిపై కోర్టు శిక్షలు మొత్తం రూ 99,000/- జరిమానా
- 13 మందికి జైలు శిక్ష
- ఒక్క క్షణం అజాగ్రత్తం జీవితాకాలం విషాదం , ఒక్క తప్పు ఎన్నో ప్రాణాలకు ముప్పు
- మద్యం మత్తులో డ్రైవింగ్‌పై జిల్లా పోలీసుల కఠిన చర్యలు
- ఎస్పి యం. రాజేష్ చంద్ర,







కామారెడ్డి బ్యూరో జున్ 1(విజన్ఆంధ్ర)జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ప్రతిరోజు జరుగుతున్నాయని, సోమవారం 87 మందిపై కోర్టు శిక్షలు మొత్తం రూ 99,000/- జరిమానా,13 మందికి జైలు శిక్ష కోర్టు తీర్పు చేసినట్టు తెలిపారు.ఒక్క క్షణం అజాగ్రత్త తో జీవితాకాలం విషాదం అని ఒక్క తప్పు ఎన్నో ప్రాణాలకు ముప్పుగా మారుతుందని ఆయన అన్నారు.మద్యం మత్తులో డ్రైవింగ్‌పై జిల్లా పోలీసుల కఠిన చర్యలు తప్పవని ఎస్పి యం. రాజేష్ చంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.సోమవారం జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి మొత్తం 87 మందిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి కలిపి ₹9,000/- జరిమానా విధించింది. అదనంగా 13 మందికి జైలు శిక్షలు విధించగా, అందులో 2 మందికి ఒక రోజు, 10 మందికి రెండు రోజుల పాటు, 1 వ్యక్తికి మూడు రోజుల పాటు జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, "ప్రతిరోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ కుటుంబ సభ్యులు చెప్పే 'జాగ్రత్తగా వెళ్లండి' అనే మాటలో మీపై ఉన్న ప్రేమ, మీరు క్షేమంగా తిరిగి రావాలనే ఆశ దాగి ఉంటుంది. అయితే రోడ్డుపై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ కుటుంబాన్ని జీవితాంతం విషాదంలోకి నెట్టివేస్తుంది. రోడ్డు ప్రమాదం అనేది కేవలం ఒక సంఘటన కాదుడ అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, ఒక చిన్నారి జీవితాంతం మిగిలే బాధ. క్షణిక ఆనందం కోసం మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దు" అని తెలిపారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని, ఇది వ్యక్తిగత భవిష్యత్తు కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

# నారాయణపేట లో ఉద్రిక్తత

- లవ్ జిహాద్ కు మైనర్ బాలికబ
- పేట బంద్ విజయవంతం
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి
- హిందూ సంఘాల డిమాండ్
- భారీ పోలీసు బందోబస్తు



నారాయణపేట, జూన్ 1 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రం సోమవారం ధర్నాలు,పట్టణ బంద్ తో అట్టుడికి పోయింది.ఆదివారం 11 గంటల యాభై నిమిషాలకు స్థానిక కురువ గేరి వీధిలో నివసిస్తున్న మైనర్ బాలిక వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అశ్విని తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకోవడం జరిగిం ది. వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా మైనర్ బాలి కను ప్రేమ పేరుతో లోభర్చుకొని తీవ్ర వేధింపులకు గురి చేస్తూ, లవ్ జిహాద్ పేరుతో అనేకసార్లు కామ వాంఛ తీర్చుకుంటూ పెళ్లి చేసుకుం టానని నమ్మించి, మోసం చేయడంతో పాటు మతం మార్చుకోవాలని ఒత్తిడి తీసు కురావడంతో అమ్మాయి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహ త్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అదే రోజు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అలాగే కేసు నమోదు చేశా రు. అమ్మాయి మృతదేహా నికి పోస్ట్ మార్టం నిర్వహించి న అనంతరం ఊరేగింపుగా తీసుకెళ్తూ పాత బస్టాండ్ దగ్గర వీర సవర్కర్ చౌరస్తా లో ధర్నా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వాల్మీకి నాయకులు, హిందూ సంఘాలు నినాదా లు చేశారు. పోలీసులు వచ్చి అమ్మాయి కుటుంబ సభ్యుల కు న్యాయం చేస్తామని చెప్ప డంతో ధర్నా విరమించారు. ఆ తర్వాత అంత్యక్రియలు పూర్తి చేశారు.నిదితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణపేట బంద్ కూవ్ వాల్మీకి సంఘం, హిందూ సంఘాలు పిలుపు నివ్వ డంతో స్వచ్ఛందంగా జిల్లా కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణ బంద్ పాటించడం జరిగింది.

**బస్ డిపో వద్ద ఉద్రిక్తత**లవ్ జిహాద్ కు బలి అయిన బాలిక కుటుంబానికి న్యాయంచేయాలని,నిదితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించి న బంద్ లో భాగంగాహిందూ సంఘాల నాయకులు,బిజెపి నాయకులు,వాల్మీకి సంఘం నాయకులు ఆర్టీసీ బస్సులు కదలకుండా డిపో ముందు బైఠాయించారు.దాంతో పోలీ సులు బస్సులను వదిలేందు కు ప్రయత్నించడంతో వాగ్వా దం జరిగింది.దాంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పోలీసులు ఎట్టకేలకు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ తో పాటు,కౌన్సిలర్ల ,హిందూ సంఘాల నాయకులు, వాల్మీకి సంఘం నాయకుల ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.దాంతో యధావిధిగా మధ్యాహ్నం నుంచి ఆర్టీసీ బస్సులు నడిచాయి.

**బంద్ విజయవంతం:**మైనర్ బాలిక ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని,బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హిందూ సంఘాలు వి ఎచ్ పి,భజరంగ్ దల్,వాల్మీకి సంఘం,బిజెపి ఇచ్చిన బంద్ పిలుపు మేరకు నారాయ ణపేట బంద్ విజయవంతం అయింది.ఈ బంద్ తో వ్యాపార కేంద్రాలు, విద్యా సంస్థలు,బ్యాంకులు,హోటళ్ళు,పాన్ డబ్బాలు సైతం స్వచ్ఛందంగా మూసివేసి బంద్ కు మద్దతు పలకడంతో బంద్ విజయవంతం అయింది.బంద్ సందర్బంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.బంద్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# నిరుపేద కుటుంబాల అంతిమ సంస్కారాల కోసం ప్రత్యేక వసతుల ఏర్పాటుకు చర్యలు

## పద్మాక్షి శివ ముక్తి ధామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని,కూడా చైర్మన్,కలెక్టర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 01 (విజన్ ఆంధ్ర)హనుమకొండ: సుదూర ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం వరంగల్ మహానగరానికి వచ్చి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమస్యను గుర్తించిన అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనిత రెడ్డి విషయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సమస్యను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో నేడు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ,కూడా సంబంధిత అధికారులతో కలిసి పద్మాక్షి శివ ముక్తి ధామ్ స్థలాన్ని పరిశీలించారు. నిరుపేదలు, వలస కార్మిక కుటుంబాలు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు.పుల్లూరి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవావేత్త అనిత రెడ్డి, పలువురు స్వచ్ఛంద సేవకులు పాల్గొని తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ఈ వసతులు అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని, తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

- అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణిలో 291 దరఖాస్తుల స్వీకరణ



రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 1 (విజన్ ఆంధ్ర): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అందిన ప్రతి దరఖాస్తుపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా మొత్తం 291 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి సేవలుప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్ స్థాయిలో కూడా ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి దరఖాస్తులు 103
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జూన్ 01:(విజన్ ఆంధ్ర)ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 57 దరఖాస్తులు, డీపీఓ 6, మున్సిపాలిటీ 6, డిడబ్ల్యుఓ 4, మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 103 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఏవో, డిఎంహెచ్ఓ వెంకటరమణ,డి ఇ ఓ అశోక్, డి సి ఓ ప్రవీణ్, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, ఎస్ సి సంక్షేమ అధికారి దయానందరాణి ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 పోస్టర్ ఆవిష్కరణ

- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , కలెక్టర్లు




హనుమకొండ జిల్లా ప్రతినిధి , జూన్ 1 (విజన్ అంధ్ర)ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 గోడపత్రిక (పోస్టర్)లిలిను వరంగల్ పశ్చిమ. శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హనుమకొండ,వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారదలతో కలసి కుడా కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల ఏర్పడుతున్న దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలు, వీధి నాటకాలు, చర్చా వేదికలు, అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించాలని సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ఏక వినియోగ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, గాజు మరియు స్టీల్ బాటిళ్లు, విస్తర్లు వంటి సహజసిద్ధమైన, పునర్వినియోగ ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని కోరారు.అఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ మరియు జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జోనల్ ప్రయోగశాల పర్యావరణ శాస్త్రవేత్త జీమూత వాహన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ



సూర్యాపేట జూన్ 01:(విజన్ ఆంధ్ర)శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూన్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.

# వి.ఓ.ఏపై అక్రమ వసూళ్ల ఆరోపణలు

- తొలగించి రికవరీ చేయాలని మహిళా సంఘాల ఫిర్యాదు



చింతపల్లి, జూన్ 1 (విజన్ ఆంధ్ర):చింతపల్లి మండలం పి.కె. మల్లేపల్లి గ్రామ వి.ఓ.ఏ గనిపల్లి మాధవిపై శ్రీనిధి, బ్యాంకు రుణాల పేరుతో అక్రమ వసూళ్లు, ఫోర్జరీ సంతకాలు చేసినట్లు ఆరోపిస్తూ గ్రామ మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఆమెను తక్షణమే విధుల నుంచి తొలగించి,వసూలు చేసిన సొమ్మును రికవరీ చేసి,కొత్త వి.ఓ.ఏను నియమించాలని డిమాండ్ చేశారు.గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించిన విచారణలో వి.ఓ.ఏపై వచ్చిన ఆరోపణలు నిరూపితమయ్యాయని, దీంతో మహిళా సంఘాల సభ్యులు, లీడర్లు ఏకగ్రీవంగా ఆమెను విధుల నుంచి తొలగించాలని తీర్మానించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అక్రమాలపై పలు ఆరోపణలుశ్రీనిధి రుణాలు పూర్తిగా చెల్లించినప్పటికీ సభ్యుల వద్ద నుంచి అదనంగా రూ.5 వేలకుపైగా వసూలు చేసినట్లు ఆరోపణ.రుణాల మంజూరుకు లక్ష రూపాయలకు రూ.1,000 నుంచి రూ.5,000 వరకు కమిషన్ తీసుకున్నట్లు ఆరోపణలు.బ్యాంకు రుణాల కోసం ఒక్కో సంఘం నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేసినట్లు సభ్యులు తెలిపారు.నాలుగేళ్ల క్రితం మరణించిన సభ్యురాలి పేరుతో రుణాలు తీసుకొని,కొత్త సభ్యుల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపించారు.జైశ్రీరామ్ సంఘ సభ్యుల నుంచి రూ.5,500 వసూలు చేసి రశీదు ఇవ్వకపోవడంతో పాటు ఎటువంటి ఖాతాలోనూ జమ చేయలేదని పేర్కొన్నారు.వరలక్ష్మి సంఘంలో సంఘ తీర్మానం లేకుండానే శ్రీనిధి రుణం తీసుకున్నట్లు ఆరోపించారు.సంఘ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలి సంతకాలను ఫోర్జరీ చేసి నగదు బదిలీలకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యులు, లీడర్లతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.అధికారుల స్పందనపై అసంతృప్తిడి.ఎం.జి, సి.సి, ఎ.పి.ఎం తదితర అధికారుల సమక్షంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ నెల 23న ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు వి.ఓ.ఏ వద్ద ఉన్న రికార్డులు, రిజిస్టర్లు స్వాధీనం చేసుకోలేదని వాపోయారు. ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ ఆమె మండల స్థాయి సమావేశాలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఆరోపణలు రుజువైనందున గనిపల్లి మాధవిని వి.ఓ.ఏ విధుల నుంచి తొలగించి, అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని రికవరీ చేసి, ఆమె స్థానంలో కొత్త వి.ఓ.ఏను నియమించాలని మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# స్మశాన వాటిక అభివృద్ధికి మున్సిపాలిటీ పూర్తి సహకారం

- చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి బ్యూరో జున్ 1(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 8వ వార్డు మున్సిపల్ స్మశాన వాటిక అభివృద్ధిని మున్సిపాలిటీ అడ్డుకుంటోందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు.జూన్ 5న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశానికే తొలి ప్రాధాన్యతా ఇస్తామన్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నిబంధనల ప్రకారం అనుమతులు రాగానే తదుపరి చర్యలు వేగవంతం. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పీ ఆర్) తయారీలో ఉందని,అన్ని అనుమతులు పూర్తి కాగానే నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు పూర్తి నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తాం అని అన్నారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ధ్యేయం అని ప్రజల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. త్వరలోనే ఈ స్మశాన వాటికను అన్ని హంగులతో ఆదర్శవంతమైన సదుపాయంగా తీర్చిదిద్దుతాం అని స్పష్టం చేశారు.

# ఓకే ఫ్రెండ్, ఆప్షన్ 3 హెడ్డింగ్‌తో ఫుల్ ప్రెస్ నోట్ రెడీ

- రేపటి తరాల కోసం నేడు మొక్క నాటుదాం.
- పర్యావరణ పరిరక్షణ - మన సామాజిక బాధ్యత.
- వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ధడే సహదేవరావు పిలుపు.



ములుగు జూన్ 01, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యమని, రేపటి తరాలకు ఆరోగ్యకర వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. సోమవారం: కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే బీసీ పొలిటికల్ జేఏసీ ఎజెండా

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేందర్ నాయుడు నియామకం
- అవినీతిపరుల భరతం పడుతున్నాం..
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఎజెండాగా భావించి బీసీ పొలిటికల్ జేఏసీ ముందుకు సాగుతుందని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు కార్యక్రమంలో.... మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన బి.మహేందర్ నాయుడును బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా రాచాల నియమించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... నేడు



మదనపురం మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా మహేందర్ నాయుడు ముందుండి ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్నాడని, ఆయన సేవలు ఒక మండలానికి పరిమితం కాకుండా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నియమిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీ నిర్వహిస్తున్న అనేక ఉద్యమాలలో మహేందర్ నాయుడు చురుకైన పాత్ర పోషించాడని అన్నారు. గొప్ప పోరాట పటిమ కలిగిన నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంటుగా ఉంటే బీసీ పొలిటికల్ జేఏసీ మరింత బలపడుతుందనే నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. నేటినుంచి జిల్లాలోని అన్ని మండల కమిటీలు నాయకులు మహేందర్ నాయుడు నాయకత్వంలో మరింత చురుకుగా పాలుపంచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీకి ఏ విధంగా సహకరించారో మహేందర్ నాయుడుకు కూడా అదేవిధంగా ప్రోత్సహించి వెన్ను తట్టి నిలవాలని ప్రజలకు, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులకు, మీడియాకు విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి ప్రతిపక్ష పాత్ర పోషించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం పట్టడంలో కూడా ముందు నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ నాయకులు బాలవర్ధన్, రాములు, కురుమూర్తి, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జూన్ 2న కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు
- జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు

ములుగు జూన్ 01; విజన్ ఆంధ్ర ప్రతినిధి : మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించి, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వేడుకల నిర్వహణకు సంబంధించి వేదిక, కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ తదితర అంశాలపై



సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రజలకు చాటిచెప్పేలా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పిడుగుపాటు మృతుల కుటుంబాలకు మంత్రుల పరామర్శ, తక్షణ సాయం రూ.30 వేలు

- ఇందిరమ్మ ఇల్లు, రూ.5 లక్షల సాయానికి హామీ- మంత్రి సీతక్క, జూపల్లి

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 1 విజన్ ఆంధ్ర.. రెబ్బెన మండలంలో పిడుగుపాటుకు మృతి చెందిన దంపతుల కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పరామర్శించారు. మృతుల స్వగ్రామంలో కుటుంబ సభ్యులను ఓదార్చి, తక్షణ సాయం కింద రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. "ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించేందుకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, "ప్రకృతి వైపరీత్యాల్లో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది. వారి పిల్లల చదువు, జీవనోపాధికి అవసరమైన సహాయం చేస్తాం. అని తెలిపారు. కొలాం గిరిజనులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. (గ్రాు+) అయిన కొలాం తెగలో ప్రతి బిడ్డా చదువుకోవాలి. అందుకు ప్రభుత్వం గురుకులాలు, హాస్టళ్లు, స్కాలర్‌షిప్పులు, ఉచిత పుస్తకాలు, యూనిఫాం వంటి వసతులు కల్పిస్తోంది" అని తెలిపారు. చదువుకుంటేనే ఉద్యోగ, ఉపాధి



అవకాశాలు మెండుగా ఉంటాయి. పిల్లలను బడికి పంపే బాధ్యత తల్లిదండ్రులదే. డ్రాపౌట్ లేకుండా చూడాలి. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఉన్నత చదువులకు, విదేశీ విద్యకు కూడా సహాయం అందుతోంది" అని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక కొలాం పెద్దలు, తల్లిదండ్రులతో మంత్రి మాట్లాడి, విద్యా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

**దంపతుల మృతి కుటుంబానికి తీరని లోటు మంత్రి సీతక్క..**

పిడుగుపాటుకు మృతి చెందిన టేకం భీమ్-రాజు భాయ్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మృతుల కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్షాకాలంలో ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని గిరిజనులకు సూచించారు. ప్రభుత్వం తరఫున మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున తక్షణమే ఎక్స్‌గ్రేషియా అందేలా చర్యలు చేపడతాం. పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటాం" అని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. మండలంలోని కొలాం గూడెంలో నివసిస్తున్న (గ్రాు+)కు చెందిన 50 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. శిథిలావస్థలో ఉన్న గుడిసెలను పరిశీలించారు. "ఇళ్లన్నీ కూలిపోయే దశలో ఉన్నాయి. వర్షాకాలం వస్తోంది. ఇక్కడి కొలాం గిరిజన కుటుంబాలన్నింటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలి" అని అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఒక్క అర్హుడూ మిగిలిపోకూడదని సూచించారు. PVTG తెగలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆసిఫాబాద్ నియోజవర్గ ఇన్చార్జి శ్యామ్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు నైతం రామచందర్, హేమలత, పార్టీ నాయకులు బొల్లం వెంకన్న, అంకం గౌరయ్య, బుర్ర రమేష్ గౌడ్, చుంచు బాబురావు, బుద్దే శేఖర్, రామ్ చందర్, శోభన్, గణపతి, కూన సురేష్, నల్లూరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (విజన్ ఆంధ్ర): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం



ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చి పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 59 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు సిద్ధం చేయాలి

- ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్-01(విజన్ ఆంధ్ర) : ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి ఆయిల్ పామ్ ప్రైమరీ, సెకండరీ నర్సరీలను, ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి ప్రభుత్వ భూములను, నిర్మాణానికి సిద్ధంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో 48 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరీని పరిశీలించిన కలెక్టర్, రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేర రైతులకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేయాలని సూచించారు. గత సంవత్సరం 40 వేల మొక్కలను ఇతర జిల్లాలకు సరఫరా చేసినట్లు, వాటిని తిరిగి తీసుకువస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం



20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలపగా, 1,000 ఎకరాలకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ర్యాకల్ దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను పరిశీలించి, మండలంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సిద్ధం చేసి సమర్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో హార్టికల్చర్ అధికారులు ఎస్. మహేష్, జ్యోతి, తిరుమల ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్‌కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ప్రారభించిన గ్రామ సర్పంచ్ కొర్స రమేష్.



జూలూరుపాడు జూన్ 1 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం అనంతారం గ్రామం లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చే పెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమం లో భాగంగా వైరా నియోజకవర్గం. జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో నిర్మాణం పూర్తి గృహప్రవేశానికి చేరుకున్న ఇందిరమ్మ ఇళ్ళను సామూహిక గృహప్రవేశాల లో భాగంగా అనంతారం గ్రామంలో సర్పంచ్ కొర్సా రమేష్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన కట్ చేసి నూతన గృహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శైలజ ఉప సర్పంచ్ కుంజా రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు బండారు తిరుమలరావు గణప శ్రీకాంత్ గ్రామ దీపిక రేపాల లక్ష్మి వివో అధ్యక్షురాలు మలకం శిరీష వార్డు నెంబర్లు బండారు అమల ఇర్పా సునీత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పోగుల బాలకృష్ణ బండారు నాగేశ్వరరావు చౌడం రవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి పర్యావరణ పరిరక్షణే భావి తరానికి ఇచ్చే కానుక

- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్య నాయక్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (విజన్ ఆంధ్ర) :పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నేడు మనం చేసే పర్యావరణ పరిరక్షణే భావి తరానికి ఇచ్చే గొప్ప కానుక అని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జూన్ 1నుండి 12 వరకు అటవీ శాఖ ద్వారా నిర్వహించనున్న పర్యావరణ వారోత్సవాలు కార్యక్రమం సోమవారం పట్టణంలోని ఇకో పార్క్ లో నిర్వహించగా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ లో సేద తీరడానికి వచ్చే ప్రజలకు పరిశుభ్ర వాతావరణం ఆహ్లాదకరకంగా అనిపించే విధంగా ఉండాలని, పార్కులో ఎక్కడ చెత్త చెదారం లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నియంత్రించాలని, ప్లాస్టిక్ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు పార్కులోని ప్లాస్టిక్, ఇతర చెత్త చెదారాన్ని సేకరించి శుభ్రం చేశారు. వారం రోజుల రోజుకో కార్యక్రమం చొప్పున చేపట్టి పర్యావరణ పరిశుభ్రత,



మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టాలని అటవీ శాఖ అధికారి, సిబ్బందిని ఆదేశించారు. జూన్, 12 వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో జూన్ 3న సైకిల్ ర్యాలీ, వాకథాన్, 4న విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు. ఇర్వహించడం, 5న విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం, జూన్ 6న ప్రకృతి చర్యలు, 8వ తేదీన వన దర్శిని ఇకో పార్క్ దర్శిని, 9న కమ్యూనిటీ ఇకో యాక్టివిటీలు, 10న గ్రామ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం, 11నాడు జూ పార్క్, అటవీ సందర్శన, 12న ముగింపు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. రోజు వారి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పి డి ఆర్ డి ఓ ఉమా దేవి, అటవీ శాఖ అధికారి నరేందర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నానమ్మ హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించారు

- -మానవ హక్కుల కమిషన్‌కు మనవడి ఫిర్యాదు

హైదరాబాద్, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : తన నానమ్మను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా మంథిని మండలం పోతారం గ్రామానికి చెందిన జనగరి మొండి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం తన నానమ్మ జునగారి పార్వతికి చెందిన ఎకరం భూమిని కాజేయాలనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులే కుట్ర పన్నారని ఆరోపించారు. ఆస్తి వివాదానికి సంబంధించి కోర్టులో వాస్తవాలు వెల్లడించే అవకాశం ఉండటంతో 2025 ఆగస్టు 17న పార్వతిని హత్య చేసి, అనంతరం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. కేసు దర్యాప్తును



తప్పుదారి పట్టించారంటూ ఎస్ఐ రమేష్, ఆసుపత్రికి చెందిన శంకర్, జాగిరి సదానందం పేర్లను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. అలాగే బోగిరి భాస్కర్ భార్య స్వరూప, బోగిరి వెంకన్న భార్య స్వప్న, బోగిరి రాజమ్మ, దాసరి వెంకటస్వామి తదితరులను అనుమానితులుగా పేర్కొన్నారు. తమకు వారి నుంచి ప్రాణహాని ఉందని, తక్షణ రక్షణ కల్పించడంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను జనగరి మొండి కోరారు.

# సీసీపీఎల్ క్లబ్ లీగ్ చాంపియన్‌గా వైకింగ్స్ పీసీ



హైదరాబాద్, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : నగరంలో పది వారాల పాటు సాగిన సీసీపీఎల్ క్లబ్ లీగ్ హైదరాబాద్ టోర్నీలో వైకింగ్స్ పీసీ చాంపియన్‌గా నిలిచిందని సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సహ వ్యవస్థాపకులు యశ్వంత్ బియ్యాల, విక్రాంత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నగరంలోని క్రాస్‌కోర్ట్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఫైనల్లో వైకింగ్స్ పీసీ 4-0 తేడాతో పెంగ్విన్ పీసీపై ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుందని తెలిపారు. కాన్ఫరెన్స్-ఎ ఫైనల్లో పెంగ్విన్ పీసీ 4-2తో డీఆర్‌సీ స్పోర్ట్స్ ఫౌండేషన్ను ఓడించి ఫైనల్ చేరగా, కాన్ఫరెన్స్-బి ఫైనల్లో వైకింగ్స్ పీసీ 3-3తో బిల్డ్ క్రూతో సమంగా నిలిచి, గేమ్ బ్రేకర్‌లో 25-22తో గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించిందని తెలిపారు. ఈ లీగ్‌లో 350 మందికిపైగా ఆటగాళ్లు పాల్గొనగా, 92 మంది మహిళలు ఉన్నట్లు చెప్పారు. 220కిపైగా మ్యాచ్‌లు నిర్వహించగా, 8 వేల మందికిపైగా క్రీడాభిమానులు వీక్షించారని తెలిపారు.

# వనపర్తి జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

- జూన్ 1 నుంచి 30 వరకు నిషేధాజ్ఞలు
- ముందస్తు అనుమతి లేనిదే సభలు, ర్యాలీలు నిషిద్ధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజల సాధారణ జీవనాన్ని నిరంతరాయంగా కొనసాగించడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా జూన్ -01 నుంచి జూన్ -30 వరకు 30 పోలీస్ యాక్ట్1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నాయి. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయిడ అందరూ తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందండి. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయి. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్పీ తెలిపారు.

# ఫీర్జాదిగూడలో కనుల పండుగగా బీరప్ప స్వామి కల్యాణం

**పాల్గోన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,ఎగ్గే మల్లేశం,క్యామ మల్లేశం..**

బోడుప్పల్,జూన్ 01(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ ఫీర్జాదిగూడ మిని ట్యాంక్ బండ్ వద్ద సోమవారం శ్రీ బీరప్పస్వామి, కామరాతిదేవిల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. కురుమ కుల ఆచారం మేరకు ఒగ్గు కళాకారులు ఒగ్గు కథ చెప్పారు. ఆలయం నుంచి స్వామివారిని ఉదయం పదిన్నర గంటలకు గద్దెపైకి చేర్చి కల్యాణం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం,కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల ఆచార వ్యవహారాలను సంరక్షించుకునేందుకు కురుమలు తరచూ



ఇలాంటి ఉత్సవాలు జరపడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా బీరప్పస్వామి పండగకు పురాతన కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ,సభ్యులు మంగ వెంకటేష్ కురుమ,మరాటి మల్లేష్ కురుమ,గొరిగె నర్సింహ్మా కురుమ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసర్ల బీరప్ప కురుమ, తెలంగాణ సిద్దు కురుమ,నిర్వాహకులు జోగు సోమలింగం కురుమ,జోగు సోమేష్ కురుమ,మరాటి శివేందర్ కురుమ,కేమిడి సత్యనారాయణ కురుమ,నకిర్త అమర్నాద్ కురుమ,బాల్దె మహేందర్ కురుమ తదితరులు పాల్గోన్నారు.

# వేసవిలో హైడ్రేషన్‌కు రియల్ యాక్టివ్ సహజ కొబ్బరి నీరు

హైదరాబాద్, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో డాబర్ తన రియల్ యాక్టివ్ కొబ్బరి నీరును మార్కెట్లోకి విడుదల చేసినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మయాంక్ కుమార్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫుడ్స్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ మోనిషా ప్రశర్ తోకలసి ఆయన మాట్లాడుతూ అదనపు చక్కెర లేకుండా, సహజ ఎలక్ట్రోలైట్‌లతో కూడిన ఈ పానీయం వేసవిలో శరీరానికి తేమను అందిస్తూ సహజ హైడ్రేషన్ పానీయంగా పనిచేస్తుందని అన్నారు. రియల్ యాక్టివ్ కొబ్బరి నీరు అలసటను తగ్గించి, హైడ్రేషన్‌కు మద్దతు ఇస్తుందని, జీర్ణక్రియతో పాటు చర్మ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుందని అన్నారు. చక్కెరతో కూడిన కార్బోనేటెడ్ పానీయాలకు ప్రత్యామ్నాయంగా 100 శాతం కొబ్బరి నీటి గుణాలతో ఈ ఉత్పత్తిని అందిస్తున్నామని చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర 12 వ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పిఏసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. జూన్ 1: (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మాజీ కార్పొరేటర్ల కు, నాయకులకు, కార్యకర్తలకు, కాలనీల వాసులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు శ్రేయభిలాషులకు,పాత్రికేయ మిత్రులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని , ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి సంక్షేమం మరియు అభివృద్ధి అనే మార్క్ ను మీ ఆశీస్సులతో అభివృద్ధి మార్క్ ను చేసి చూపిస్తామని తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదుదారులు ఇక కార్యాలయాల చుట్టూ తిరగొద్దు.

**- 100% ఫైల్ క్లియరెన్స్ - కలెక్టర్ కఠిన ఆదేశాలు.**

**- దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం.**



ములుగు జూన్ 01;విజన్ ఆంధ్ర ప్రతినిధి : సోమవారం :కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సారి మొత్తం 100 దరఖాస్తులు అందగా, వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవి 25, పెన్షన్లకు 37, ఇతర శాఖలకు చెందినవి 38 ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 100% పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీదారులకు ఎప్పటికప్పుడు పరిష్కార స్థితిని తెలియజేయాలని, ఏ ఒక్క ఫైలు పెండింగ్‌లో ఉండకూడదని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి అబ్రహం లింకన్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి అబ్రహం లింకన్ సూచించారు. సోమవారం వనపర్తి ఆర్డిఓ కార్యాలయంలో డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి అబ్రహం లింకన్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం, అర్జీల సత్వర పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. నేడు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 5 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ యునైటెడ్ ధర్నా.

**- తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పణ.**



ములుగు జూన్ 01, విజన్ ఆంధ్ర ప్రతినిధి : కేంద్ర కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల రైతులు, కార్మికులు, ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ యునైటెడ్ మల్లంపల్లి మండల కార్యదర్శి వడ్లూరి వెంకన్న ఆరోపించారు. సోమవారం మల్లంపల్లిలో ధర్నా చేసి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మండల సీనియర్ అసిస్టెంట్ రాజేందర్‌కు మెమోరాండం అందజేశారు. పెట్రో, డీజిల్, ఎరువుల ధరలు తగ్గించాలి. అన్ని పంటలకు ఎం ఎస్ పి చట్టబద్ధ హోదా కల్పించి రైతు, కార్మిక రుణాలు మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయితే సూరయ్య, వేముల శ్రీనాథ్, బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రోడ్లకు మోక్షం..

## రూ.32 లక్షల సీసీ రోడ్డు పనుల పరిశీలించిన మాజీ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పోరేటర్లు




బోడుప్పల్,జూన్ 01( విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు త్వరలో పూర్తి కానున్నాయని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. సోమవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బచ్ పన్ స్కూల్ మెడిప్లస్ నుంచి అమృత బార్ సమీపంలోని మెడిప్లస్ వరకు చేపట్టనున్న కొత్త సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా రూ.32 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రోడ్డు పనులు పూర్తయితే స్థానికులకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పీ. హరినాథ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త దుర్గమ్మ, చీరాల నరసింహ, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, సుమన్ నాయక్, సీసా వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు కుర్రి శివశంకర్, అసర్ల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

**- జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు**

**- 55 లక్షల మొక్కల నాటేందుకు కార్యాచరణ**




భద్రాద్రి కొత్తగూడెం, బ్యూరో జూన్ 02 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టనున్న కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి గ్రామం, విద్యాసంస్థ, ప్రభుత్వ కార్యాలయం భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాపాలనప్రగతి కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 55 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, అన్ని శాఖల సమన్వయంతో లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉందని, గత రెండేళ్లుగా అన్ని శాఖల సమన్వయంతో ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని చెప్పారు. పామాయిల్, జామాయిల్, వెదురు తదితర పంటల సాగు విస్తరించడంతో జిల్లా పచ్చదనంతో కళకళలాడుతోందని, రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని వెల్లడించారు. అనంతరం ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో భద్రత కోసం వినియోగించే సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్‌కు సేవలాల్ సేన వినతి**

**- ఆధార్ తప్పులు సరిచేసి నిలిచిపోయిన బిల్లులు విడుదల చేయాలని డిమాండ్**



కొత్తగూడెం బ్యూరో, జూన్ 02 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాలో అనేక మంది పేదలకు ఇండ్లు, పట్టాలు మంజూరయ్యాయని తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం, సాంకేతిక లోపాలు మరియు కఠిన నిబంధనల కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల్లో ఆన్‌లైన్ నమోదు సమయంలో జరిగిన పొరపాట్ల కారణంగా ఒకరి పేరుతో మరొకరి ఆధార్ నంబర్లు నమోదయ్యాయని, దీంతో అసలైన లబ్ధిదారులకు అందాల్సిన నిధులు నిలిచిపోయి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అదేవిధంగా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్దేశించిన కొలతల కంటే కొద్దిగా ఎక్కువ విస్తీర్ణంలో స్లాబ్ నిర్మించుకున్న పేద కుటుంబాలకు బిల్లులు నిలిపివేయడం అన్యాయమన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం అనేక మంది పేదలు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశారని, బిల్లులు అందక అప్పుల భారం తాళలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించి గ్రామ పంచాయతీ వారీగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ నమోదులో జరిగిన తప్పులను సరిదిద్దాలని కోరారు. అలాగే స్లాబ్ కొలతలకు సంబంధించిన నిబంధనల్లో కొంత సడలింపు ఇచ్చి, నిలిచిపోయిన ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే విడుదల చేసి పేద కుటుంబాలను ఆదుకోవాలని సేవలాల్ సేన తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లావుడియా వెంకటేష్ నాయక్, ధరావత్ కృష్ణ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల సవరణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**- డూప్లికేట్ ఓటర్లపై ప్రత్యేక పరిశీలన,**

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు నమోదు లక్ష్యం,**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే29 జిల్లా లో జూన్ 15వ తేదీ నుండి నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్, జిల్లాలో చేపట్టనున్న ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమంపై రాష్ట్ర ఎన్నికల అధికారులకు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ......, ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి అత్యంత కీలకమని , జిల్లాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేలను కచ్చితత్వంతో నిర్వహించేందుకు దీూలు, సూపర్వైజర్లు, ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల పేర్ల తొలగింపు, డూప్లికేట్ నమోదుల పరిశీలన వంటి అంశాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తామని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియను కచ్చితత్వంతో నిర్వహించి, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన మరియు వలస వెళ్లిన ఓటర్ల వివరాల నవీకరణను సమయపాలనతో పూర్తి చేస్తామని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రజలకు ఎన్నికల నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్ పై వచ్చే ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి సమయపాలనతో పరిష్కరించేలా చర్యలు ఉంటాయని, జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్డీవోలు సురేష్ బాబు, బస్సిలాల్ , యాదగిరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, అన్ని మండలాల తహశీల్దార్లు , ERO\T, AEROలు, దీూ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ వేడుకలకు సింగరేణి సిద్ధం

**- జూన్ 2న ప్రకాశం స్టేడియంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు**

**- సీఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ముఖ్య అతిథి**

**- గోడపత్రిక ఆవిష్కరించిన జీఎం కవితా నాయుడు**



కొత్తగూడెం బ్యూరో, జూన్ 02 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి సంస్థ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా వేడుకల వివరాలు, సాంస్కృతిక కార్యక్రమాల సమాచారంతో రూపొందించిన గోడపత్రికను సోమవారం జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ & పీఎం కవితా నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 137 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కోల్‌బెల్ట్ ప్రాంతంలోని అన్ని ఏరియాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ప్రధాన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 2న ఉదయం 7.30 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహిస్తారని, అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించి ప్రకాశం స్టేడియం నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు 'తెలంగాణ రన్' నిర్వహిస్తారని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యక్రమంలో సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఉదయం 9.15 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఎస్&పీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ప్రకాశం స్టేడియం నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పిస్తారు. అనంతరం సాయంత్రం 7 గంటల నుంచి ప్రముఖ కళాకారుల ప్రదర్శనలతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి సీతాప్రసాద్ బృందం క్లాసికల్ డాన్స్ ప్రదర్శించనుండగా, సినీ గాయకులు సాయి చరణ్, సత్యభామ స్వాతి, నజీరుద్దీన్, రజనిలతో సినీ మ్యూజికల్ నైట్ ఆకట్టుకోనుంది. అలాగే ఈటీవీ జబర్దస్త్ ఫేమ్ సద్దాం, బిందాస్ భాస్కర్, పులి టీమ్ సభ్యులు వినోదాన్ని పంచనున్నారు. ప్రముఖ యాంకర్ జోర్దార్ వెన్నెల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సింగరేణి ఉద్యోగులు, కొత్తగూడెం పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది.

## బాల్క సుమన్ అరెస్ట్ కు నిరసనగా బిఆర్ఎస్ రాస్తారోకో



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 01,(విజన్ ఆంధ్ర ) చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ కు నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మరియ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదేశానుసారం బాల్క సుమన్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖాడిస్తున్నామని అన్నారు.సింగరేణి సంస్థ, కార్మికుల కు అన్యాయం జరుగుతుందని, సింగరేణి సంస్థ ను కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉందని మాట్లాడినందుకు అరెస్టు చేయడం షోచనియమన్నారు,బేషరతుగా బాల్క సుమన్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బాల్క సుమన్ వ్యాఖ్యల్ని వక్రీకరించ్చారని ఆరోపించారు.బాల్క సుమన్ కు న్యాయస్థానం పై పూర్తి విశ్వసం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,టీబిజికేఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ శాఖ పర్యావరణ వారోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 01 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవాలు 2026 జూన్ 01 సోమవారం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ వారోత్సవాలు జూన్ 01 నుండి జూన్ 12, 2026 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి పర్యావరణ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ జెండా ఊపి అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కోట్‌పల్లి రిజర్వాయర్ వరకు నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ వృక్షారోపణ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించబడింది. కార్యక్రమంలో కె. శ్యామ్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, వికారాబాద్, శ్రీ శ్రీనివాస్, బిఆర్ డిఓ, వికారాబాద్, నంద కుమార్ జడ్పీ సీఈఓ, వికారాబాద్, రఘుకుమార్ సిఐ వికారాబాద్, శ్రీదేవి సరస్వతి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, తాండూరు, జి. ప్రతిమ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, పర్గి, పి. నాగేశ్వరరావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, వికారాబాద్‌తో పాటు అటవీ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు విని పరిష్కారానికి ఆదేశించి

**- ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి**

**- కలెక్టర్ చిత్ర మిశ్రా**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూర) జూన్.01..ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి.. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని.. సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న లోకాయుక్త, ఎన్ హెచ్ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లిరెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలిలి రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు, వరదలు, విపత్తులు, ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.




నిర్మల్ జిల్లా,జూన్ 01,(విజన్ ఆంధ్ర); జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సోమవారం జిల్లా పరిషత్ (ఎఫ్ఏసీ) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు కార్యాలయ ఉద్యోగులు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ డి. శంకర్, సూపరింటెండెంట్ ఆర్. పోశెట్టి, సీనియర్ అసిస్టెంట్ షాహిద్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నిర్మల్ డి. ఆర్. ఓ గా రమేష్ రాథోడ్



నిర్మల్ జిల్లా, జూన్ 01,(విజన్ ఆంధ్ర); నిర్మల్ జిల్లా నూతన డిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన రాథోడ్ రమేష్.


# ప్రజావాణికి 148 ఫిర్యాదులు



నిజామాబాద్, జూన్ 01 : (విజన్ ఆంధ్ర )ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి


**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



గద్వాల జూన్ 01 (విజన్ ఆంధ్ర) ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగ రావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణలతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ వారం వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఫైల్స్ ను జూన్ 15వ తేదీ లోగా క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యత


**- జిల్లా కలెక్టర్ రాజర్షి షాలి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 01, (విజన్ ఆంధ్ర) పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి సామాజిక బాధ్యత అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే 99 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అడవులను రక్షించడం, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని బాధ్యతగా కాపాడటం వంటి పనులను ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. తద్వారా జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక ప్రణాళికలో ముఖ్యంగా జల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుందని, నీటి వృథాను అరికట్టి, ప్రతి నీటి బొట్టును అత్యంత విలువైనదిగా భావించి పొదుపు చేయాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ రహిత జీవితాన్ని అలవర్చుకోవడంలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, రీసైక్లింగ్ పద్ధతులను పాటించాలని సూచించారు. భూమిపై ఉన్న ప్రతి జీవిని రక్షిస్తూ జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని గుర్తుచేశారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను అదుపు చేయడానికి కార్బన్ ఉద్గారాలను తగ్గించి మన భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. "పచ్చదనం పెంచుదాం – పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో సాగుతున్న ఈ 99 రోజుల సుదీర్ఘ కార్యాచరణలో జిల్లా ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున భాగస్వాములు అయి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, జడ్పీ సీఈఓ రవి, అటవీ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## రూ. 30 లక్షలతో సిరిచేల్మా మల్లికార్జున స్వామి ఆలయం వద్ద పనులకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- తీరనున్న భక్తుల ప్రధాన దారి కష్టాలు**



ఇచ్చోడ,జూన్ 01 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చొడ మండలంలో ప్రసిద్ధిగాంచిన పురాతన పుణ్యక్షేత్రం సిరిచేల్మా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణానికి రూ. 30 లక్షలతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు సక్రమంగా జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఎంతో ప్రసిద్ధిగాంచిన సిరిచేల్మా మల్లికార్జున ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని, త్వరలోనే ఆలయ అభివృద్ధి కొరకు రూ. 2 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వీలైనంత త్వరగా మంజూరు చేయిస్తానని అన్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, ఇచ్చొడ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పాండు, గడిగే సుభాష్, మల్లేష్, రషీద్, నజీర్, నర్వడే రమేష్, కరీం, సురేందర్ గౌడ్, విజేందర్, శ్రీకాంత్, అలీం, బాపురావు, సూర్యకాంత్, నరేష్, సచిన్, రాంచందర్, పొచ్చన్న మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి




గద్వాల జూన్ 01 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయిన వారికి గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గద్వాల పట్టణం సంబంధించిన అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా గద్వాల నియోజకవర్గం 160 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ లో దాదాపుగా 500 పైగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని గృహప్రవేశాలు కూడా చేయడం జరిగింది. ఇంకా 2000 మంది పైగా లబ్ధిదారులు 80% ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 2000 చొప్పున కేటాయించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు ఎవరు కూడా అపోహాలకు చెందవద్దండి దశలవారీగా ప్రతి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా ఇప్పిస్తామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని అని అన్నారు. మొక్కజొన్న కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నిన్ననే డబ్బులు నమోదు కావడం జరిగింది అని పేర్కొన్నారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతివలకు ఆపదలో అండగా "ఆదిలాబాద్ షీ టీం"

**- మహిళలు, బాలికలు నిర్భయంగా షీ టీంను సంప్రదించాలి**

**: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 01, (విజన్ ఆంధ్ర) : మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం మే నెలలో విశేష సేవలు అందించిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ షీ టీం నిర్వహించిన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. మే నెలలో జిల్లాలో మొత్తం 64 ఫిర్యాదులు (పిటిషన్లు) అందగా, వాటిపై తక్షణ స్పందనతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలను వేధింపులకు గురిచేస్తున్న 55 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. వీరిలో 40 మందిపై పెట్టి కేసులు నమోదు చేయగా, 18 మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. 40 పెట్టి కేసులు, అలాగే 2 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మహిళల పట్ల నేరాలు, వేధింపుల విషయంలో రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా షీ టీం అప్రమత్తంగా వ్యవహరించి 4 బాల్య వివాహాలను అడ్డుకొని సంబంధిత కుటుంబాలకు చట్టపరమైన అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళల భద్రత, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళల హక్కులు తదితర అంశాలపై జిల్లావ్యాప్తంగా 42 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 46 గ్రామాలను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. అలాగే వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు, యువతకు 64 కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇక బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో షీ టీం సభ్యులు నిరంతరం నిఘా ఉంచుతూ 114 హాట్స్పాట్లలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులు, ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా వెంటనే డయల్-100 లేదా 8712659953 నంబర్ ద్వారా ఆదిలాబాద్ షీ టీంను సంప్రదించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




గద్వాల జూన్ 01 (విజన్ ఆంధ్ర) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ నిషేధానికి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగిల్ యూజు ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో ఈ కవర్లను వినియోగించకుండా పౌరులందరూ సహకరించాలన్నారు. ఈనెల ఐదున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ప్లాస్టిక్ నిషేధం పై ముద్రించిన గోడపత్రికలను విడుదల చేశారు. మే 31న వరల్డ్ నో టొబాకో డే పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. జిల్లాలో డ్రగ్స్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తులను తీసుకోవడం వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా డ్రగ్ ఫ్రీ ఇండియా పేరుతో ముద్రించిన గోడ పత్రికలను కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. అనంతరం పొగాకు ఉత్పత్తులు తీసుకోకుండా ఉండాలనే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, అటవీ శాఖ రేంజ్ అధికారి పర్విజ్ అహ్మద్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**- శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలి**


**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**



గద్వాల జూన్ 01 (విజన్ ఆంధ్ర) : తమ కుటుంబ క్షేమం కంటే సమాజ క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని, శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. జిల్లాలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై కేశవ రావు, సీసీఎస్ (42 సంవత్సరాల సర్వీస్ ), ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి సీసీఎస్ (37 సంవత్సరాల సర్వీస్ ), ఏఎస్సై జగదీశ్ కుమార్ కెటి దొడ్డి పోలీస్ స్టేషన్ (35 సంవత్సరాల సర్వీస్ )లను జిల్లా ఎస్పీ సోమవారం రోజు ఘనంగా పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కంటే సమాజ క్షేమం కోసం నిరంతరం సేవలందించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారులు తమ విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించారని తెలిపారు. ఇలాంటి అధికారులు రాబోయే తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, అందుకు కుటుంబ సభ్యుల సపోర్ట్ ఎంతో ఉందని కొనియాడారు. ఎక్కడ పని చేసిన ఇష్టపడి పని చేస్తే తప్పకుండ విజయం సాధిస్తారని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిత్యం యోగ లేదా వ్యాయామం చేయాలని, తమ పిల్లలకు క్రమశిక్షణతో గైడ్ చేస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ సుఖసంతోషాలతో, ఆనందంగా జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. రిటైర్మెంట్ అయినా వారికీ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పీ వై. మొగిలయ్య, కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, గద్వాల్ సి ఐ టి. శ్రీను, కెటి దొడ్డి ఎస్సై శ్రీనివాస్, స్టాఫ్, డి.ఎస్పీ కార్యాలయ స్టాఫ్, పదవి విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు


**- హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఎమ్మెల్యే**



గద్వాల జూన్ 01 (విజన్ ఆంధ్ర) జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో, తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టను సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి


**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,జూన్ 01,(విజన్ ఆంధ్ర); ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డి ఆర్ ఓ రాథోడ్ రమేష్, ఎస్ డి సి జల కుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రావిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి


**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,జూన్ 01,(విజన్ ఆంధ్ర); రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం జరగనున్న రాష్ట్రావిర్భావ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన వేదిక, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, షామియానా, జెండా ఆవిష్కరణ స్థలం, స్టాల్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పుష్కరాలకు సంబంధించి నిర్మాణ, మరమ్మత్తుల పనులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా,జూన్ 01,(విజన్ ఆంధ్ర); రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి, అవసరమైన నిర్మాణ పనులు, మరమ్మత్తుల పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గోదావరి పుష్కరాల కు సంబంధించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణ పనులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కర ఘాట్లు, రహదారులు, త్రాగునీటి ట్యాంకులు, లైటింగ్ కొరకు అవసరమైన నిర్మాణాలు, మరమ్మతుల పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్మాణాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఈఈ ఆర్డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 01 , (విజన్ ఆంధ్ర) : శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూన్ 1 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డ కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## వరి ధాన్యం కొనుగోలును తక్షణమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా, జూన్ 01,(విజన్ ఆంధ్ర); వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన మొత్తం ధాన్యం, ఇప్పటివరకు జరిగిన కొనుగోళు ,, ఇంకా పూర్తిచేయాల్సిన కొనుగోలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. స్థానిక రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైస్ మిల్లును కలెక్టర్త నిఖీ చేశారు. అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించి, మిల్లు సామర్థ్యం, గోదాములో నిల్వ ఉన్న ధాన్యం, అందుబాటులో ఉన్న స్థలం, హమాలీల లభ్యత తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్స మీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వరి ధాన్యం విస్తీర్ణం, దిగుబడి, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్ల వివరాలను సమీక్షించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 01,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం అధికారుల ప్రాధాన్య కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 85 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికలను సమయానికి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రావడం నివారించేందుకు శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు

**- 9కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి.**

**- 8గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.**



వెల్దండ జూన్ 01 (విజన్ఆంధ్ర). దేశంలోనే నిరుపేదలకు అత్యధికంగా ఇళ్లు పంపిణీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పేరుతో రాజకీయం చేసేది అని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మోర సుజాత, వానరాసి లక్ష్మీ, వానరాశి భాగ్యమ్మ, వనరాశి పున్నయ్య లు గృహ ప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, వావిళ్ళ సంజీవ కుమార్, కిసాన్ సెల్ పర్వత్ రెడ్డి, కాయితీ విజయేందర్ రెడ్డి,ఉప సర్పంచి ఎర్ర శ్రీను, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హరికిషన్, మాజీ మండల అధ్యక్షులు ముడావత్ మోతీలాల్, వార్డుసభ్యులు వాణి పురుషోత్తం, శేఖర్, కిష్టల్, కవిత రమేష్ ,వెంకటేష్ , కొండయ్య, మంజుల శ్రీను, దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ , తిరుపతి రెడ్డి , రషీద్, బాదేపల్లి మల్లయ్య, మాసుల బాలరాజు, రేవల్లి రాజు, జంగిలి ఆనంద్ రాజు,కృపానందం, కొయ్యల పుల్లయ్య, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించండి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 01 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారము కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన "ప్రజావాణి" కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్ డి ఓ తహసిల్దార్ ల పరిదిలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని , ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాశించారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, ఆసరా పెన్షన్లు , రేషన్ కార్డులు, గృహనిర్మాణము, వ్యవసాయం,ఉపాధి, జిల్లా పంచాయతి, భూ సర్వే వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తు లపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా 110 దరఖాస్తులు వచ్చాయని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి,అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ . జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ ,వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ వినియోగం తప్పనిసరి..

## భౌతిక ఫైళ్ళకు ఇక పై తావులేదు

**- కఠిన ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**

**- ఫైళ్ల పరిష్కారం లో జాప్యంపై సీరియస్**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



కడప,జూన్ 01 (విజన్ ఆంధ్ర) డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల నిర్వహణ కేవలం ఈ–ఆఫీస్ ద్వారానే తప్పనిసరిగా జరగాలని, భౌతిక ఫైళ్లను వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ సమావేశపు హాలు నందు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు డిఆర్ఓ మల్లికార్జునుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రతి అధికారి ఈ ఆఫీసు ద్వారా ఫైల్స్ పంపాలని గత ఆరు నెలలుగా ఆదేశాలు ఉన్నప్పటికీ,కొన్ని కార్యాలయాల్లో అంతర్గత ఫైళ్లను ఇంకా భౌతికంగానే నడుపుతున్నారని,ఇది క్రమశిక్షణారాహిత్యమే కాకుండా చట్టవిరుద్ధమని ఆయన హెచ్చరిస్తూ,ప్రతి కార్యాలయం నుండి ఈ ఆఫీసు ద్వారా ఫైల్స్ పంపాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ లాగిన్ లోకి వచ్చిన ఫైల్‌ను గరిష్టంగా రెండు రోజుల్లోపు పరిష్కరించాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఆడిట్ బృందాలతో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికనునిర్వహిస్తోందన్నారు. ఈవేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికం గానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు 1) కడప మండలం రవీంద్ర నగర్ కు చెందిన చిట్టిబోని కృష్ణయ్య తనకు పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. 2) కడప మండలం శంకరాపురం కు చెందిన చీదెళ్ళ సులోచన తనకు వితంతు పించన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు.అ) కడప చిన్న చౌక్ కు చెందిన గోలి ఈశ్వరీ దేవి ఫ్లాట్ నెం.13, 14 హద్దులు చూపమని, సర్వే నెం.204/2, 204/3 స్థలములో(ఎకరా 8 సెంట్ల స్థలము) గత సంవత్సరము నుండి తిరుగుచున్నాను. రెవెన్యూ వారు ఇది భూ సమస్య అని త్రిప్పుచున్నారని. వీరి భూమికి రీ సర్వే నిర్వహించి న్యాయం చేయాలనీ అర్జీ సమర్పించారు. 4)సికే దిన్నె మండలం చెర్లోపల్లి కి చెందిన ఎం.సుబ్బారాయుడు తాను ఏ పనీ చేయలేనని ముగ్గురు పిల్లల పోషణ భారంగా ఉందని తనకు పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ అర్జీని సమర్పించారు. 5)కడప నగరానికి చెందిన ఎం పర్వీన్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయుటకు అర్జెంట్ సమర్పించారు ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి,పర్యాటక శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పరిషత్ సి ఇ ఓ రామచంద్రారెడ్డి,ఎస్–ఎస్ఏ పి ఓ అనురాధ, ఎస్డీసిలు శాంతమ్మ, వెంకటపతి, రంగస్వామి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**- సోమశిల, నార్లాపూర్, ఉయలవాడ ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**- భద్రత, బస, హెలిప్యాడ్, సమీక్షా సమావేశ ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**



కొల్లాపూర్ జూన్ 1 : (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం ఈ నెల జూన్ 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతోంది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సోమశిల, నార్లాపూర్ ప్రాంతాలతో పాటు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని ఉయాలవాడ ప్రాంతాలను సందర్శించి ముందస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. మొదట సోమశిలలోని హరిత గెస్ట్ హౌస్‌ను సందర్శించిన అధికారులు, ముఖ్యమంత్రి బస చేయనున్న గదులు, సమావేశ మందిరాలు, విశ్రాంతి సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్య ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టుల సమీక్షా సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. హరిత గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాలు, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, సమావేశ ప్రాంగణంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ రాకపోకల దృష్ట్యా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ స్థలాన్ని కూడా పరిశీలించిన అధికారులు, అక్కడ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకల నిర్వహణకు సంబంధించిన చర్యలపై సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి పర్యటన ప్రాంతాలకు వెళ్లే రహదారుల మరమ్మతులు, శుభ్రత పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం నార్లాపూర్‌లోని పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ3 పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి ఈ పర్యటనలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ స్టేజ్3 పనులను ప్రత్యక్షంగా పరిశీలించనున్న నేపథ్యంలో అక్కడి పనుల పురోగతి, సందర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సాగునీటి ప్రాజెక్టులలో ఒకటిగా ఉన్నందున, ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఉయాలవాడలో నూతనంగా నిర్మించిన నీటిపారుదల శాఖ కార్యాలయ సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడి హెలికాప్టర్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. అనంతరం కుమ్మెర ప్రాంతంలోని పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌సీ పార్థసారథి, ఆర్డీఓ బన్సీలాల్, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్‌బాబు, డీఎస్పీ శ్రీనివాస్, తహసీల్దార్ మాధవి, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ తబితా రాణి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రజల రాజ్యాంగ హక్కులకు సంబంధించినది

**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 01 (విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కలిసి జూబ్లీహిల్స్‌లోని కమిషనర్ ఆఫ్ పోలీస్ ఐసీసీసీ కార్యాలయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) అధికారుల ఎదుట హాజరై తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తన వ్యక్తిగత అంశం కాదని, రాజకీయ అంశం కూడా కాదని, ఇది తెలంగాణ ప్రజల రాజ్యాంగబద్ధమైన హక్కులకు సంబంధించిన అత్యంత కీలకమైన విషయమని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తన మొబైల్ ఫోన్ అనుమానాస్పదంగా ట్యాపింగ్‌కు గురైందని, ఈ విషయమై తొలిసారిగా డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ఫిర్యాదు అనంతరం పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా తమ ఫోన్లు ట్యాపింగ్‌కు గురయ్యాయని ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది కేవలం సంభాషణలను వినడమే కాకుండా వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవహారాలు, వ్యక్తిగత స్వేచ్ఛలో అక్రమ జోక్యమని యెన్నం పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్–21 ప్రకారం ప్రతి పౌరుడికి గోప్యత హక్కు ఉందని, సుప్రీంకోర్టు పుట్టస్వామి తీర్పు ద్వారా గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించిందని గుర్తుచేశారు. అలాగే ఆర్టికల్–19 ప్రకారం భావ ప్రకటనా స్వేచ్ఛకు హామీ ఉందని, ఫోన్లు ట్యాప్ అవుతున్నాయనే భయం ఉంటే ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడలేరని అన్నారు. "భయం ఉన్న చోట స్వేచ్ఛ ఉండదు.. స్వేచ్ఛ లేని చోట ప్రజాస్వామ్యం ఉండదు" అని వ్యాఖ్యానించిన ఆయన, రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమన్నారు. రాజకీయ పోటీ ఎన్నికల ద్వారా జరగాలని, గూఢచర్య మార్గాల్లో కాదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేవలం రాజకీయ నాయకులకు మాత్రమే సంబంధించినది కాదని, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, విద్యార్థులు సహా ప్రతి మొబైల్ వినియోగదారుడి హక్కులకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం జరిగిందని, నిఘా రాజ్యం కోసం కాదని అన్నారు. ఈ కేసులో పూర్తి నిజాలు వెలుగులోకి రావాలని, ఎవరు ఆదేశించారు, ఎవరు అమలు చేశారు, ఎంతమంది ప్రభావితులయ్యారు అనే అంశాలపై ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విచారణ ప్రతీకారం కోసం కాదని, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతోందని స్పష్టం చేశారు. కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా, వారు ఎంతటి ఉన్నత స్థానాల్లో ఉన్నా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందేనని, ప్రజాస్వామ్యంలో ఎవరూ చట్టానికి అతీతులు కారని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## గోలేటిలో 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమం ఘనంగా నిర్వహణ...

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 01 విజన్ ఆంధ్ర కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం–4లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు 'అమ్మ మాట అంగన్వాడి బాట' కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలు పునఃప్రారంభమైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నిరుపేద కుటుంబాలు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో నిర్వహిస్తున్నామని





పేర్కొన్నారు. త్వరలోనే అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని, పిల్లలకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేసి, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి వేతనాల పెంపు దిశగా కూడా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పిల్లలే నిజమైన ఆస్తి అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలను ప్లే స్కూళ్లు, అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి మంచి అలవాట్లు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇక జిల్లాలోని రెండు నియోజకవర్గాల గిరిజన కుటుంబాలకు చెందిన సుమారు వెయ్యి మందికి హైదరాబాద్ నగరాన్ని సందర్శించే అవకాశం కల్పిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఎన్నడూ హైదరాబాద్ చూడని గిరిజనులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం తో పాటు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థు లకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ప్రజాప్రతిని ధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీ హరిత మేడం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో, అంగన్వాడి టీచర్స్ తో మాట్లాడారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్వేత శుక్ల, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంబ్లే అనిల్, మార్కెట్ కమిటీ ఇరుకుల్ల మంగ, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత అ (వ) రి గోస !

## - అన్నదాతకు అడుగడుగునా అవాంతరాలు...

## - వరి అమ్మకంలో రైతుల అష్టకష్టాలు





**కాటారం, జూన్ 1 (విజన్ఆంధ్ర) :** ఆరుగాలం శ్రమించి పంటను పండించిన అన్నదాతకు చివరకు తన పంటను అమ్ముకోవడమే ప్రహసనంగా మారుతోంది. విత్తనం వేసిన నాటి నుంచి కోత వరకు ఎన్నో కష్టనష్టాలను భరించిన రైతులు, పండిన ధాన్యాన్ని విక్రయించే సమయంలో మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆఖరికి వడ్లు అమ్ముకోవడానికి వరి కల్లాల వద్దకు తీసుకువస్తే.. కాపల లేక పశువుల మేత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాల నుంచి వరి కల్లాల వరకు ధాన్యాన్ని తరలించడానికే రైతులు నానా తంటాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన తర్వాత కూడా వారికి ఉపశమనం లభించడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తిస్థాయిలో అందకపోవడంతో పాటు మధ్యదళారుల దోపిడీ రైతులను తీవ్రంగా నష్టపరుస్తోంది. మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, బస్తాకు రెండు నుంచి మూడు కిలోల వరకు తరుగు పేరిట కోత విధిస్తున్నారు. మరోవైపు హమాలీల కాంటా జిమ్మిక్కులతో రైతులకు అదనపు నష్టం వాటిల్లుతోంది. ఫలితంగా కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతన్న మోసపోతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం డివిజన్ పరిధిలో గల కాటారం, మహాముత్తారం, మల్హర్ మహాదేవ్‌పూర్, పలిమెల మండలాల రైతులు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వరి కల్లాల నుంచి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించడం రైతులకు తలకు మించిన భారంగా మారింది. అంతేకాకుండా, ధాన్యం విక్రయించిన తర్వాత రైతుల ఖాతాల్లో నగదు జమ కావడంలోనూ జాప్యం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. ప్రతి దశలోనూ పైసల పర్సెంటేజీలు, అక్రమ వసూళ్లు రైతులపై మరింత భారాన్ని మోపుతున్నాయి. రైతాంగం ఎదుర్కొంటున్న ఈ సమస్యలను పరిష్కరించి, మద్దతు ధరతో పాటు పారదర్శక కొనుగోలు వ్యవస్థను అమలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. "అన్నం పెట్టే రైతు కన్నీరు పెడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యాడు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆన్లైన్ స్పూఫింగ్ మాయాజాలం...!!

- అప్రమత్తతే ఆయుధం
- నకిలీ కాల్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత సందేశాలు
- ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్లు
- ఒక్క క్లిక్... జీవితాంతం నష్టం
- స్పూఫింగ్ అలర్ట్ మీ ఫోన్‌కూ రావచ్చు ఆ కాల్





***ఆన్లైన్ స్పూఫింగ్ బారిన పడుతున్న సమాజం... అప్రమత్తతే అసలైన రక్షణ... అవును నిజమే.... కాస్త ఓపిగ్గా చదవండి.... మీ కోసమే ఈ ప్రత్యేక కథనం.....***

**హైదరాబాద్, జూన్ 01 (విజన్ ఆంధ్ర) :** డిజిటల్ యుగంలో సాంకేతికత మన జీవితాలను సులభతరం చేసింది. బ్యాంకింగ్ నుంచి బిల్లుల చెల్లింపుల వరకు, ఉద్యోగాల కోసం దరఖాస్తుల నుంచి ప్రభుత్వ సేవల వరకు అన్నీ ఇప్పుడు చేతిలోని మొబైల్‌లోనే అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ సౌలభ్యాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు కొత్త కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. ముఖ్యంగా "ఆన్లైన్ స్పూఫింగ్" అనే మోసం ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతోంది.

స్పూఫింగ్ అంటే నమ్మకమైన వ్యక్తి, సంస్థ లేదా అధికారిక వెబ్‌సైట్‌లా నటిస్తూ ప్రజలను మభ్యపెట్టడం. బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ కాల్స్ చేయడం, ప్రభుత్వ సంస్థల లోగోలు ఉపయోగించి నకిలీ వెబ్‌సైట్లు సృష్టించడం, బహుమతులు గెలిచారని లేదా ఖాతా బ్లాక్ అవుతుందని భయపెట్టి వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి పద్ధతులు ఇందుకు ఉదాహరణలు.

ప్రస్తుతం మోసగాళ్లు కేవలం ఫోన్ కాల్స్‌కే పరిమితం కావడం లేదు. సోషల్ మీడియా, వాట్సాప్, ఈమెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా కూడా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల బ్యాంకు ఖాతాల్లోని సొమ్ము క్షణాల్లో మాయమవుతోంది. ముఖ్యంగా వృద్ధులు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్నవారు వీరి వలలో సులభంగా




చిక్కుతున్నారు.

ఈ పరిస్థితుల్లో ప్రజలలో సైబర్ అవగాహన పెరగడం అత్యవసరం. తెలియని నంబర్ల నుంచి వచ్చిన కాల్స్‌ను నమ్మకూడదు. ఓటీపీలు, బ్యాంకు పాస్‌వర్డ్‌లు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలి. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి.

ప్రభుత్వం, బ్యాంకులు, పోలీసు శాఖలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజలు స్వయంగా




అప్రమత్తంగా ఉండడమే అసలైన రక్షణ. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, మన జాగ్రత్తకు ప్రత్యామ్నాయం లేదు.

డిజిటల్ ప్రపంచంలో ప్రతి కాల్‌ను, ప్రతి లింక్‌ను, ప్రతి సందేశాన్ని ఒకసారి పరిశీలించి స్పందించండి. అప్రమత్తతే ఆన్లైన్ మోసాలకు చెక్ పెట్టగలిగే అత్యంత ప్రభావవంతమైన ఆయుధం.

ఫిర్యాదు కోసం

సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు "నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్"లో ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. డబ్బు లావాదేవీల వివరాలు, స్క్రీన్‌షాట్లు, ఫోన్ నంబర్లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలి.

**గడ్డం రాజు**
స్పెషల్ కరస్పాండెంట్ (విజన్ ఆంధ్ర)..

# అభివృద్ధి పేరుతో అవస్థలు.. మల్లకార్జున నగర్‌లో ప్రజల విలవిల...

**- గుంతలు తవ్వి వదిలి వేసిన అధికారులు, కాంట్రాక్టర్..**
**-కేబుల్ పనుల పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం..**
**- విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.....**



బోడుప్పల్,జూన్ 01( విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ మల్లికార్జున నగర్‌లో జరుగుతున్న 11 కెవి భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే ఇరుకైన రోడ్ల మధ్యలో మంచినీటి పైపులైన్ పక్కనే విద్యుత్ కేబుల్ వేయడంపై కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. "భవిష్యత్తులో వాటర్ లైన్ మరమ్మతుల సమయంలో లేదా ఇతర పనులలో పొరపాటున విద్యుత్ వైర్ కట్ అయితే పరిస్థితి ఏమిటి..?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల భద్రతను పట్టించుకోకుండా అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా పనులు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. కేబుల్ పనుల కోసం తవ్విన గుంతలను పూడ్చకుండా మధ్యలోనే వదిలేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మహిళలు, వృద్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తవ్విన మట్టి, రోడ్డు శిథిలాలను అక్కడే వదిలేయడంతో దుమ్ము, ధూళి సమస్యలు పెరిగాయని స్థానికులు చెబుతున్నారు. వెంటనే సంబంధిత శాఖలు స్పందించి గుంతలను పూడ్చి, రోడ్లను యథాస్థితికి తీసుకురావాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారులు వెంటనే స్పందించి గుంతలు పూడ్చాలి**
**- జాకీర్, కాలనీవాసి**



ఇరుకైన రోడ్డులో మంచినీటి పైపులైన్ పక్కనే 11కెవి కేబుల్ వేయడం ప్రమాదకరం. భవిష్యత్తులో వాటర్ లైన్ పనుల్లో వైర్ కట్ అయితే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించి గుంతలు పూడ్చాలి.

# రోడ్డుపై ఆహారం కోతులకు మరణశాసనం, భక్తులు గమనించాలి

- మీరు వేసే పండే వాటికి ఉరితాడు,మైసమ్మ గుడి వద్ద కోతుల వరుస మరణాలు
- చేతితో చేసే దానం చావుకు కారణం కావొద్దు కోతులను కాపాడండి
- మైసమ్మ గుడి వద్ద రోడ్డుపై ఆహారం వేయడం వల్ల కోతుల మరణాలు
- పుణ్యం కోసం చేసే పని పాపంగా మారొద్దు,రోడ్డుకు దూరంగా వేయండి పండ్లను

జడ్చర్ల / నవాబ్‌పేట, జూన్ 1, (విజన్ ఆంధ్ర): పుణ్యం వస్తుందని కోతులకు రోడ్డుపై ఆహారం వేస్తే అదే వాటికి మృత్యుపాశంగా మారుతోంది. నవాబ్‌పేట మండలంలోని ఫతేపూర్ మైసమ్మ ఆలయ ప్రాంతంలో జంతు ప్రేమికులు, భక్తులు మెయిన్ రోడ్డుపైనే పండ్లు, కూరగాయలు వేస్తుండడంతో ఆహారం కోసం వచ్చిన కోతులు వాహనాల కిందపడి ప్రాణాలు కోల్పోతున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి రెండు మూడు రోజులకో కోతి రోడ్డు ప్రమాదంలో చనిపోతోంది. రోడ్డుపై ఆహారం వేయడం వల్ల కోతులన్నీ



ఒకేచోట గుంపుగా చేరి, వాహనాలకు అడ్డంగా వచ్చి బలవుతున్నాయి. మనం పుణ్యం కోసం చేసే ఈ పని వాటికి శాపంగా మారుతోంది.

కోతులను కాపాడాలంటే ఇలా చేయండి:


- కోతులకు ఆహారం వేయాలనుకుంటే రోడ్డుకు కనీసం 50 మీటర్ల దూరంలో, చెట్ల పొదల్లో వేయండి.
- వాహనాల రాకపోకలు లేని ఖాళీ ప్రదేశాలను ఎంచుకోండి.
- రోడ్డు పక్కన కాకుండా లోపలికి వేస్తే కోతులు సురక్షితంగా తింటాయి.
- మీరు వేసే గుప్పెడు మెతుకులు వాటికి ప్రాణదానం చేయాలి కానీ, ప్రాణం తీయకూడదు.

మూగజీవాలపై దయ చూపడం గొప్ప విషయం. కానీ ఆ దయ వాటి మరణానికి కారణం కాకూడదు. దయచేసి బాధ్యతగా వ్యవహరించండి. మన ఒక్క జాగ్రత్త వందల కోతుల ప్రాణాలు కాపాడుతుంది అని గ్రామస్తులు, పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై అటవీ శాఖ అధికారులు స్పందించి ఆలయ పరిసరాల్లో అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ తెగువ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించు కొని ఆనాటి జ్ఞాపకాలు

**విజన్ ఆంధ్ర(01) హైదరాబాద్**

మీసం మెలేసిందమా తాత చెబుతండె మీ నాయన లాగెయ్యకముందే నైజామోని పైజామ్ ఊడబీకినమని రాజకీయ రణరంగ దురంధరుడు రావి నారాయణరెడ్డి పట్టిన గొడ్డలి సాక్షిగా దుష్కర ముష్కర రజాకార్ల ఆగడాలను అడ్డంగా నరికినమని సాటి తెలుగోడు నన్ను వజ్రాయుధమంటు ఆంధ్రమహా సభలుపెట్టి ఆకాశానికి ఎత్తినప్పుడు మూడు కోట్ల ఆంధ్రులను ముడిబిగించి చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అంటు మా నాయన గల్లెగిరేసి తనను తాను మరిచాడు చేసిన తప్పును తెలుసుకొని




తెలంగాణ తొలి ఉద్యమకర్తగా 360మందిని పోగొట్టు కున్నాడు మోసానికి రక్త చరిత్రగా నిలిచాడు. మా అమ్మ ఎత్తిన రోకలి బండ నా చేతి కలమై తెలంగాణ గళమై మట్టి మనుషులను ఒక్కటి చేసి మలి ఉద్యమ శక్తిగా మలిచాను సబ్బండ జాతులను సకల జనుల సమ్మె గా మార్చి పంగోడుగా మనపాలోడుగా చెప్పుకున్న చరిత్రను మార్చాను నిఖార్సైన తెలంగాణ వానిగా కష్టాలను కన్నీళ్ళను ఎదపై మోస్తు నమ్మకమైన నాగరిక మైన ప్రజాస్వామ్య ధీమంతుల తెలంగాణ పండ్లబుట్టను నా కొడుక్కి కానుకనిస్తున్న డాక్టర్ బొడ్డోజు మల్లయాచారి

# జూన్ 21న ఇందిరా పార్కులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

**- "తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి"**
**- తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు/ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**





పరిగి జూన్ 01 ( విజన్ ఆంధ్ర ) : పరిగి పట్టణంలో ఈరోజు అనగా 01/06/2026 సోమవారం ఉదయం డాక్టర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో డాక్టర్ పిడమర్తిరవి గారు మరియు తెలంగాణ ఉద్యమకారులు అడ్వకేట్ ఆనంద్ గౌడ్,జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్,తెలంగాణ విద్యావంతుల వేదిక వెంకట్ రాములు సార్,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు,సిపిఐ నాయకులు పీర్మహమ్మద్,ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నక్క రమేష్ బాబు గార్ల చేతుల మీదుగా వాల్పోస్టర్ ఆవిష్కరించిన తరువాత ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అదేవిధంగా అర్హత గల ఉద్యమకారులకు పెన్షన్స్ మరియు నామినేటెడ్ పదవులలో మరియు పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్లతో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఎర్రగడ్డ పల్లి గోపాల్,ఓయూ జేఏసీ నాయకులు రహీం,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్న సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు



బోనకల్, జూన్ 01 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ పంచా యతీలో ఆదివారం ము మ్మరంగా పారిశుద్ధ్య పనులను సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు గ్రామపంచాయతీ కార్మికులతో చేయించారు. గ్రామంలోనే కొన్ని ప్రధాన వీధులలో మురుగునీరు నిల్వ ఉండటంతో వాటిని తొలగింప చేశారు. డ్రైనేజీ లో పేరుకుపోయిన మురికి చెత్తను మురికి నీటిని బయటకు వెళ్లే విధంగా చేయించారు. గ్రామంలోని ప్ధాన వీధులలో గల డ్రైనేజీని పూర్తిస్థాయిలో శుభ్రం చేయించినట్లు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోగాల బారిన పడకుండా డ్రైనేజీ అని పూర్తిస్థాయిలో ప్రతిరోజు శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. తమ తమ ఇల్ల ముందు ఉన్న చెత్తాచెదారాన్ని కూడా ప్రజలు తొలగించాలని సూచించారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ వస్తుందని ఆ ట్రాక్టర్ లోనే చెత్తాచెదారని వేయాలని కోరారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలందరూ గ్రామపంచాయతీకి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.






EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.